Reg. No. 1118.
315430
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

దినపత్రిక అణా
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 25-7-42 * No. 113

రాస్టావు పై జర్మను సేనల ప్రచండదాడి

నగరములో ప్రవేశించినట్లు జర్మను ప్రకటన

ఈవార్తను మాస్కో ధ్రువపరుపలేదు

వరోనెజ్‌ప్రాంతమున జర్మనుల తిరుగుదాడులు

లండన్, జూలై 24:—

తమసేనలు రాస్టాఫ్ ప్రవేశించె ననియు, నగరమునందలి కొన్నిభాగములు తమ చేతులలో నున్నవనియు, నేడు జర్మనులు అధికారరీత్యా ప్రకటించిరి. జర్మనులన్నమాటను సోవియటు అధికారులు ధ్రువపరుపలేదు.

నగరము నాక్రమించుటకు ప్రతిబంధకములు

లండన్, జూలై 25:—

శనివారము వేకువజామున బీబీసీ రేడియో ఈ క్రింది విధముగా చెప్పెను:—

రాస్టాఫ్‌లో భయంకరమైన పోరాటము జరిగి, ఇండ్లవరుసల మొత్తములు నేలమట్టమగుచుండుటచేత, జర్మనులు రాస్టాఫ్‌నాక్రమించుటకు ఆటంకము కలుగుచున్నది ఆలస్యముగా పోరు బాంబులవలనను, మందుగనులవలనను ఈ పోరాటము జరుగుచున్నది రష్యాలో నున్న జర్మనుసైనికులలో చాలమంది కడుంగడు హెచ్చరికతో ముందుకు వెళ్లుచున్నారు. నగరములో ప్రచండముగా ముందుచున్న మంటల వేడిమి దుస్సహముగా నున్నది నగరములో పాడుబడియున్న ప్రధాన రాజమార్గములు యిరువరకే జర్మనుల వశమైనవి. కాని నగర పరిసరమున నున్న కొన్ని ప్రాంతములలో సోవియటుసైనికు లింకను ఘోరముగా బాహాబాహీ యుద్ధముచేయుచున్నారు.

జర్మనులు వీరావేశముతో పోరుచున్నారు

మాస్కో, జూలై 24:—

రెడ్‌స్టార్ పత్రిక యిల్లు వ్రాయుచున్నది: జిమిలియాన్స్కాయావద్ద డాన్‌నది దాటుటకు (దిగువ డాన్‌నది) జర్మనులు వీరావేశముతో ప్రయత్నము గావించుచున్నారు. ఈ రక్షణశ్రేణిని మన సైనికులు పట్టుదలతో రక్షించుచున్నారు. 48 గంటలనుండి యిచ్చట పోరాటము ఘోరముగా చెలరేగుచున్నది. 24 గంటలనుండియు రాస్టాఫ్‌కు ఉపద్రవము హెచ్చినది.

నవోచర్‌కాస్కు ప్రాంతమున సోవియట్ల ఉపసంహరణ

యుద్ధరంగమునుండి రెడ్‌స్టార్ పత్రికకు ఈ క్రిందివార్త వచ్చినది:—

ఇటీవల జరిగిన పోరాటములో జర్మనులకు విపరీతముగా నష్టము కలిగెను దక్షిణమున రష్యావారికంటె జర్మనులకే హెచ్చు టాంకులు కలవు. శత్రుటాంకుల ఒత్తిడివలననే నవోచర్‌కాస్కు ప్రాంతములో మనమింకను వెనుకకు వెళ్ళవలసి వచ్చెను. పోరాట మిప్పుడు రాస్టాఫ్ ప్రాంతమునకు వ్యాపించినది.

రాస్టాఫ్ పట్టుకొనుటకు జర్మనుల ప్రయత్నములు

మాస్కో, జులై 25:—

అర్ధరాత్రిసమయమున సోవియటుసైనికాధికారులీ క్రింది ప్రకటన గావించిరి:—

వరోనెజ్ ప్రాంతమున పోరాటము మహాభయంకరముగా జరుగుచున్నది. ముందుకు వెళ్లుచున్న మన సైనికులకు శత్రువులు పట్టుజలతో ప్రతిఘటించుచున్నారు. డాన్‌నదిపై నున్న ఒక వంతెనపద్ద శత్రువులు బలీయమగు మూడు తిరుగుదాడులు గావించిరి. వీనిని మనవారు మరలించిరి. 700 జర్మనులకు పైగా మరణించిరి.

నవోచర్‌కాస్కు ప్రాంతములో పోరా

(6-వ పేజి చూడుడు)

శత్రువును ఆపుడు

రష్యాప్రజలకు మాస్కోరేడియో ఉద్బోధ

మాస్కో, జూలై 24:—

మన మాతృదేశమునకు ఆపత్కాలము తటస్థించినది. రష్యా ప్రజలందరును నడుములు బిగించి మన దేశమును యీ ఆపదనుండి తప్పించుటకు పోరాడవలెను. అని రష్యా ప్రజల నుద్బోధించుచు నేటి మధ్యాహ్నము మాస్కోరేడియో యిట్లు చెప్పెను:—

మన దేశములో గొప్పపోటు గావించుటకును, ఇంకా మన దేశములోనికి చొచ్చుకొని వచ్చుటకును శత్రువు తనకుగల బలములన్నిటిని సమకూర్చుకొని యున్నాడు. శత్రువు నాపవలసినదిగా దేశభక్తుల నందరిని మేము కోరుచున్నాము. మీ వక్షస్థలములను దుర్భేద్యమగు కోటగోడలుగా చేయవలసినది. ఈ 13 నెలలలో దేశభక్తి ప్రచురితులగు సోవియటుప్రజలు అమానుషమగు సాహసకార్యముల నెన్నో యొనర్చియుండిరి. ప్రజల దేశభక్తి యిప్పుడు మరింత హెచ్చినది. దేశక్షేమమునకై మీరు సాహసకార్యములు చేసిచూపవలెను పనిచేసి చూపవలెను. మీ దేశభక్తిని ప్రకటించుట కిదియొక్కటే మార్గము. ఈ విషయము దేశభక్తులకు తెలిసియేయున్నది. మాతృదేశమునందు తమకు భక్తికలదని దేశభక్తులు తప్పక ఋజువుచేసెదరు. శత్రువు నాపి, నాశము గావించెదము.

కాథిక్కారు లీక్రిందిప్రకటన గావించిరి:—

జూలై 24 తేదీన మనసైనికులు వరోనెజ్, జిమిలియాన్స్కాయా, నవోచర్‌కాస్కు, రాస్టాఫ్ ప్రాంతములలో శత్రువులతో ఘోరముగా పోరాడిరి.

గొప్ప జర్మనుసేనలు రాస్టాఫ్‌మీదికి రాబ్రయత్నించుచున్నవి.

జిమిలియాన్స్కాయావద్ద జర్మను డాన్‌నది దాట బ్రయత్నించుచున్నారు. ఒక పటాలము నది దాటగలిగెను గాని మనసైనికులు దానినోడించి, చెల్లాచెదరు గావించిరి. ఒక ప్రదేశములో సోవియటు సైనికులు నది దాటి పశ్చిమతీరమునకు వెళ్లిరి.

బ్రయన్స్కరంగములో యుద్ధము చురుకుగా జరుగుచున్నది. సోవియటుసేన అనేక జనావాసముల నాక్రమించెను.

ఇతర ప్రాంతములలో యెక్కువ మార్పులు లేవు.

నవోచర్‌కాస్కు ప్రాంతములో, సంఖ్యాధిక్యతకల అశ్వరాజ్యసేనదాడులను సోవియటు సైనికులు మరలించిరని మధ్యాహ్నసమయమున సోవియటు అధికారులు గావించిన ప్రకటన తెలుపుచున్నది.

వరోనెజ్‌ప్రాంతమున జర్మనుల తిరుగుదాడులు

మాస్కో, జూలై 24:—

మధ్యాహ్న సమయమున సోవియటు సైనికాధికారులీ క్రింది ప్రకటన గావించిరి:—

వరోనెజ్ ప్రాంతమున పోరాటము మహాభయంకరముగా జరుగుచున్నది. ముందుకు వెళ్లుచున్న మన సైనికులకు శత్రువులు పట్టుజలతో ప్రతిఘటించుచున్నారు. డాన్‌నదిపై నున్న ఒక వంతెనపద్ద శత్రువులు బలీయమగు మూడు తిరుగుదాడులు గావించిరి. వీనిని మనవారు మరలించిరి. 700 జర్మనులకు పైగా మరణించిరి.

నవోచర్‌కాస్కు ప్రాంతములో పోరా

(6-వ పేజి చూడుడు)

బ్రిటిషు సైనిక విన్యాసములు

బ్రిటిషువారి టాంకుదళముల విన్యాసముల దృశ్యము. మోటారు సైకిలుపై ఒక వార్తాహరుడు టాంకిదళపు అధికారికి ప్రధాన సేనానియుత్తరువును అందజేయుట.

ఈజిప్టు యుద్ధము :

యుద్ధము మరల స్తంభించినది

రువెయిసాట్‌కొండ పడమటి అగ్రమున

కొద్దిగా బ్రిటిషుసేన వెనుకకు తగ్గెను

మెర్సామట్రూవై మరి బ్రిటిషు నౌకాదళ విజృంభణము

కైరో, జూలై 24:—

అలామీన్ ప్రాంత మధ్యభాగములో రువెయిసాట్‌కొండ పడమటి అగ్రమున బ్రిటిషుపక్షసేనలు కొంచెము వెనుకకు పోయెనని రాయిటరు ప్రత్యేకవిలేఖరి చెప్పుచున్నాడు.

మొత్తంమీద అలామీన్ ప్రాంతములలో అన్నిభాగములలోను యుద్ధము మరల స్తంభించినది. ఉభయపక్షములును గొప్ప సన్నాహము లొనరించుటకు వ్యవధిని ఉపయోగించుచుండవచ్చును.

బ్రిటిషు ప్రకటన

కైరో, జూలై 23:—

అలామీన్ ప్రాంతంలో గురువారము జరిగిన పోరాటమును గురించి బ్రిటిషుప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

"బుధవారంనాడు జయించిన ప్రదేశములను పదిలపరచు ప్రయత్నములో బ్రిటిషు సేనలు గురువారము గడిపినవి. క్రొత్త ప్రదేశములను జయించుటకు పాటుపడలేదు.

అలామీన్ ప్రాంత ఉత్తర భాగములోను మధ్యభాగములోను కొలది బ్రిటిషు టాంకులు శత్రుసేనను హింసించెను. బ్రిటిషుఫిరంగులుకూడ కొలదిగా పనిచేసినవి. అలామీన్ ప్రాంత దక్షిణభాగమున విశేషములేమియు లేవు. మొత్తంమీద అన్ని భాగములలోను గురువారమునాడు యుద్ధము చాలా వరకు స్తంభించియున్నదనియే చెప్పవచ్చును".

ఉభయపక్షములును ఒకదానినొకటి వెనుకకు నెట్టివేయుప్రయత్నములో ముందు వెనుకలగుచున్నవి. ఒకమారు జర్మనులును ఒకమారు బ్రిటిషువారును ముందుకుపోగలుగుచున్నను మొత్తముమీద బ్రిటిషువారిదే పైచేయిగా నున్నదనియు జర్మను ప్రతిఘటన మొక్కొక్కమాటు ఫలవంతమైనను, బ్రిటిషువారు మరల పోరాటముఘనిని పురోగమనము సాగింపగలుగుచున్నారనియు వారి పురోగమనవేగమును తగ్గింపగలిగిరి గాని జర్మనులు దానిని ఆపివేయజాలకున్నారనియు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

అలామీన్ ప్రాంత మధ్యభాగము

అలామీన్ ప్రాంత మధ్యభాగమున జర్మను టాంకులను ఎదిరించుటలో బ్రిటిషుటాంకు డివిజనుకు భారతీయ కాల్బలసైనికు అపరిమితముగా తోడ్పడి శత్రువుకు విశేష నష్టము కలిగించుచున్నారు.

రువెయిసాట్ కొండయొక్క పడమటి కొనపై జర్మనులు దాడివేయుట చుండుటవల్ల దానిని రక్షించుటకు పంజాబు సైనికులు చాలా ఓపికతో పోరుచున్నారు. రెండు మైళ్ల నైరృతిగానున్న మరొకస్థలమును పట్టుకొనుటకై ఒక పంజాబు సైనికదళము శత్రు ఫిరంగిగుండ్ల పరంపరలను లెక్కచేయక విశేషమగు పట్టుదలతో ప్రయత్నము చేయుచున్నది.

డీర్ ఎల్ షీను ఆక్రమించిన భారతీయులను జర్మనులు వెనుకకు నెట్టివేయుచున్నన భారతీయ సైనికులు పోరాటమునకు మరల మరల దాడి సలుపుచున్నారు. డీర్ ఎల్ షీనకు తూర్పుభాగముపైన దక్షిణాఫ్రికా సేన విజృంభించుచున్నది.

శత్రుటాంకుబలము యెచ్చటెచ్చట బలహీనముగా నున్నదో, అచ్చటశత్రువు వెనుకకు త్రోసివేయబడెను.

అన్నిటికన్న రువెయిసాట్ కొండపయి ఈప్రాంతమున యెక్కువ ముఖ్యమైనది. దీనిని బ్రిటిషువారు బుధవారమునాడు వశపరచుకొని గురువారమునాడు జర్మను తిరుగుదాడులనుండి దానిని సంరక్షించుకొనిరని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు ఇచ్చట బ్రిటిషు టాంకుల పురోగమనవేగ

(6-వ పేజి చూడుడు)

రూర్, రైన్లాండు ప్రాంతంపై దాడి

ఫ్రాన్సు, బెల్జియంలోని శత్రుస్థావరములకు దెబ్బ

లండను, జూలై 24:—

నిన్న (గురువారం) రాత్రి జర్మనులు ఇంగ్లాండుమీదికి పంపిన విమానములకన్నా రెట్లు అధికంగా బ్రిటిషుబాంబర్లు రూర్‌పై దాడి జరిపినవని అధికారరీత్యా తెలుపబడెను. రూర్, రైన్లాండు (న్యూస్పస్గ్రంథోత్సవాలు) పై జరుపబడినదాడి అనుకూలమైన వాతావరణంలో జరిగింది. కాని కొన్ని విమానములలోనివారు దాడి సరియైనచోట జరిగిందని చెప్పినారు.

నిన్నరాత్రి న్యూస్పర్గ్‌పై బ్రిటిషు విమానములు దాడి జరిపినట్లు జర్మను అధికార ప్రకటన అంగీకరించినది.

ఫ్రాన్సు, బెల్జియంపై దాడి

శుక్రవారంనాడు ఫ్రాన్సు బెల్జియములలో జర్మను సేనలు, శతఘ్ని స్థావరములు, గూడ్సు రైళ్లు, ఇతర లక్ష్యములపైన స్పిట్ఫయిర్లు దాడి జరిపినట్లు విమానమంత్రివర్గ ప్రకటన తెలిపినది. రెండు బ్రిటిషు విమానములు తిరిగి రాలేదు. గురువారం రాత్రి రూర్, రైన్లాండులపై దాడిలో బ్రిటిషు బాంబర్లు మూడు శత్రువిమానాలను నాశనం చేసినవి.

ఛాంగ్‌కైషేక్ ప్రతినిధి

సరిహద్దురక్షణలను పరిశీలించుట

పెషావరు, జూలై 24:—

జనరలిస్మో ఛాంగ్ కైషేకుగారి ప్రత్యేకప్రతినిధిగా భారతదేశమును పర్యటించుచున్న కలనలు యస్. కే. ఈ గారి నాళ్ళ బైబరు కనుమను దర్శించుటకు వచ్చి భారతదేశ పశ్చిమోత్తర సరిహద్దురక్షణలను పరిశీలించిరి. (అ. ప్రె.)

క్రొత్త ప్రకటన అవసరము

క్రిప్సు విధానమును ఆచరణలో బెట్టవలెను

నూత్నభారత ప్రభుత్వ సభ్యుల సూచనలు

కాంగ్రెసు విరుద్ధ ప్రచారోద్దేశం.

(ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 23:—

ప్రస్తుతము వైస్రాయి కౌన్సిలు లోని భారతసభ్యులు ప్రజల నుద్దేశించి చేయుచున్న విజ్ఞప్తులను జూడగా, వారు బ్రిటిషు ప్రభుత్వమునకు క్రొత్తప్రకటన జేయవలసిన అవసరమును దెలియజేయుటకు ఎత్తియెత్తిని తెలియుచున్నది. ఆప్రకటనతోబాటు వెంటనే క్రిప్సుసూచనలను అమలు జరుపవలెనని కోరుటయు వారిపుద్దేశము. ఈ సభ్యులు కాంగ్రెసుకార్యనిర్వాహకవిధానమునకు ప్రతికూలముగా ప్రభుత్వవిధానమును ప్రోత్సహించుటకు రాజకీయప్రచారము జేయుట కంగీకరించిరి. కాని, వారు ప్రజాదృష్టిలో వైస్రాయి కౌన్సిలు ప్రతిష్ఠయు, బలము ప్రవర్ధనమగుట్లు బ్రిటిషుప్రభుత్వము యేదోఒకటి చేయవలెనని అడుగుటకును సిద్ధముగనున్నట్లున్నారు. వారుకోరేది యీవిధముగా నుండును. 'ఇపుడు వైస్రాయి కౌన్సిలునే క్రిప్సుగారి సూచనల ననుసరించి జాతీయప్రభుత్వంగా మార్చండి"

దీనిని గురించి చేయదలచిన విజ్ఞప్తి ఏవిధముగా నుండవలసినేది సభ్యులందరు తమతమ ఉద్యోగములను స్వీకరించినమీదట నిర్ణయించెదరు.

రాజప్రతినిధికార్యసంఘ కార్యదర్శి నియామకం

ఢిల్లీ, జూలై 23:—

ఇప్పుడు, రాజప్రతినిధికార్యసంఘము కు కార్యదర్శిగా వున్న విలియమ్సుగారు ముందువరకు బెంగాలు రాష్ట్రములో ప్రభుత్వోద్యోగిగావున్నారు. ఇతడు కిప్పుడు సెలవుమీద వెళ్లాడు సెలవు ముగియగానే బెంగాలులో తన వెనుకటిపనిలో చేరుతాడు కిప్పుడు ఇండియా ప్రభుత్వపు న్యాయశాఖ కార్యదర్శిగావున్న సర్ జార్జి స్పెన్సరుగారు యిటుపైని రాజప్రతినిధి కార్యసంఘ కార్యదర్శిగా పనిచేస్తారు. (ప్ర. వి.)

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణులు ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్

సింధు వరదలు

షికార్పూరు ఖాళీచేయ నవసరము

ప్రధానమంత్రి స్వయంగా పరిస్థితులను పరిశీలించుట

ప్రభుత్వ సహాయ వివరములు

కరాచీ, జూలై 24:—

సింధు ఉత్తరభాగమున అపరిమితమైన వరదలు రావటంతో 80 వేల జనసంఖ్యగల షికార్పూరుపట్టణం వెంటనే ఖాళీచేయవలసిన అవసరం గలిగినట్లు అధికారవర్గములలో విచారించగా తెలిసినది. రైల్వేవారి సహాయముతో త్వరితముగా ఖాళీచేయుచున్నారు. ఇప్పటికి వరద షికార్పూరుకు రెండుమైళ్లలో నున్నది 24 గంటలలో షికార్పూరుకు రావచ్చును. నీరు గండ్లుబడి కట్టలు తెగి అతివేగంతో వస్తున్నది.

లాహోరుకు పోవలసిన ప్రధానమంత్రి ఖాన్ బహదూరు అల్లాబక్షుగారు షికార్పూరు వాస్తవ్యులుగూడా కావటంతో ప్రయాణం మానుకొని స్వయంగా వరదల పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మరియిద్దరు మంత్రులు లెఫ్టినెంట్ మంత్రి నిచల్‌దాసు వజీరాణీగారు, పబ్లికు వర్కుల మంత్రి పీర్ అబ్దుల్ సత్తారుగారును ఇక్కడనే ఉన్నారు.

వరదనీరు రైసుకాలవలోకి, వాయవ్యపు కాలవలోకి మరలునట్లు చేయుచున్నారు. రైల్వే అధికారులు చేయగలిగినంత సహాయాన్ని చేయుచున్నారు.

ప్రభుత్వ సహాయం

సింధు ప్రభుత్వమువారు సక్కరు వద్ద వరదలచే నష్టబడిన ప్రాంతముల వారికి సహాయము చేయుటకై ప్రత్యేకము రెవిన్యూ సిబ్బంది నేర్పాటు చేసిరి సక్కరు జిల్లాకలెక్టరుకు యిందుకుగాను 18 వేల రూపాయల గ్రాంటునిచ్చిరి. సింధు ప్రభుత్వము మొత్తముమీద 50 వేల రూపాయల విరాళమునిచ్చెను. ఇది జాకోబాబాదు, సక్కరుజిల్లాలకు సమంగా పంచిపెట్టబడెను. వరదలు యింకను షికార్పూరుచేరనట్లు తెలియును. వృద్ధులు, అశక్తులను ముందు దాటించిరి. వరదలు దాదాపు 80 చదరపు మైళ్ళను ఆక్రమించినట్లు తెలియుచున్నది. ప్రభుత్వము ఫీపు ఇంజనీరు వరదల పరిస్థితిని గురించి ఒక నివేదికను బంపిరి. మరల నా ప్రాంతములకు బోయెదనని తెలియుచున్నది.

ప్రధాని లాహోరు ప్రయాణం ఆగింది

లాహోరుకు కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్‌కలాం ఆజదుగారిని కలుసుకొనుటకై బయలుదేరిన ప్రధానమంత్రి అల్లాబక్షుగారు, లెఫ్టినెంట్ మంత్రి నిచల్‌దాసుగారు నిన్న రోహ్రీవద్ద రైలు దిగవలసి వచ్చెను. వరదలవల్ల ప్రయాణం సాగలేదు

చైనాయుద్ధం

జపానువిజృంభణ తగ్గింది

రక్షణకార్యములకు దిగిరి

చుంచోపై జపాను దండెత్తునా ?

బొంబాయి, జూలై 24:—

జూలై 19న లిష్వీనుండి ముందుకు సాగిన 2000 జపానుసేనను చైనీయులు అటకాయించిరని నిన్నరాత్రి చైనీయ అధికార ప్రకటన తెలిపినది.

చేకియాంగు పరిస్థితి

నిన్న చుంకింగులో సైనికప్రతినిధి చేకియాంగు-కియాంగ్సీ రైల్వే పొడుగున గల పరిస్థితిని తెలిపెను. ఈ రహదారిమార్గమున స్వల్పచర్యలు ముఖ్యంగా క్వాంగ్షింగకు దక్షిణమున ఒకచోట జరుగుచున్నవని అతడు చెప్పెను. కాని ఈ రైల్వే జోనులో త్వరలో పెద్దయెత్తున పోరాటము జరుగబోదని అనుకుంటున్నారు జపానీయులు విజృంభణయుద్ధం తగ్గించి రక్షణయుద్ధానికి దిగిరి.

హూనాను రాష్ట్రంలో లుంఘాయి రైల్వే పడమటిభాగము పొడుగున జపానీయసేనలు కెండింతలు చేయబడినవని అతడుచెప్పెను ఈ కొత్తసమీకరణ ప్రాముఖ్యమును గురించి అడుగగా, పీపింగు-హాంకో, లుంఘాయి రైల్వేలో ముఖ్యరైల్వే జంక్షను, ఆయువుపట్టు నగరమైన చెంచోపైన జపానువారు దండెత్తవలెనని ఆలోచించుచుండవచ్చునని అతడు జవాబిచ్చెను.

చంటి బిడ్డల క్షేమములో — 'స్వామీస్ బాలజీవన్'

!

ఎన్నడూ మరువరాని మహాప్రసాదము

స్వామీస్ బాలజీవన్

బా॥ రు 0-6-0
4 బా॥ రు 1-4-0

అశ్వినీకుమార్ ఫార్మసీ, నర్సాపురం.

మీకు యిష్టమైన బిస్కట్టు



ఒక విన్నపము

కార్సు ఆఫ్ కార్లిస్లీ వారి పేరొందిన బిస్కట్లు, కార్సు టేబిల్ వాటర్ బిస్కట్లతో సహా ఇపుడు దొరకక పోవుటకుగల కారణమును తెలియపరచదలచుచున్నారు.

మేము యింకను మా శక్తికొలది పనిచేయుచున్నాము. ఇంతకుముందుకంటె యెక్కువ బిస్కట్లను చేయుచున్నాము. కాని మొదట యుద్ధసైనికులకు సరఫరా చేయుటకు యేర్పరచుకొంటిమి. ఆసేవలు మా బిస్కట్లే, ఇంకా కావలె ననుచున్నారు.

అందుచే ప్రస్తుతము మీకు లభ్యమవుట. మీరు పరిస్థితులు గమనించి మందిస్తోలు వచ్చువరకు వేచి యుండుమని వస్తున్నాము.

CARR'S TABLE WATER BISCUITS

కరకరలాడుచు, తేలికగా నుండును, బలమునిచ్చును, రుచిగా నుండును.

MADE ONLY BY
Carr's of Carlisle
ENGLAND

© C556

శరీరము, మెదడునకు మంచి ఆరోగ్యముకలుగుటకు అంతశ్శుచి మీకు అవసరము. బాధకల్గించు మలబద్ధము, పిత్తము, అజీర్ణము మొదలగు దినసంకటములు లేనట్టి, శరీరమే ఆరోగ్యమయిన శరీరము.

ఆండ్రూస్ లివర్ సాల్టును ప్రతిరోజు ఒకగ్లాసు పుచ్చుకొనుచో మీకు అంతశ్శుచిని చేకూర్చును. అజీర్ణమునకు ముఖ్యకారణమైన పదార్థము పరిచేయును. కాలేయమును బలపర్చును. పైత్యము పోగొట్టును. మలబద్ధమును పుట్టించు కల్మషములతో నెమ్మదిగాను, నిశ్శేషముగాను, సుఖవిరేచనము కల్గజేయును. అంతేగాక ఆండ్రూసు రక్తమును పరిశుభ్రపర్చి, శరీరమునంతకు హాయిని, శక్తిని చేకూర్చును. దీనిని వాడుట సులభము, అలవాటుకాదు.

అంతశ్శుచికి ప్రతిదినము వాడుడు

ఆండ్రూస్ లివర్ సాల్టు

ANDREWS
LIVER SALT

ఆరోగ్యకర పానీయము, విరేచనకారియైన టానిక్

సుభ్రపర్చును—చలవచేయును—హాయి గొల్పును—శక్తి నిచ్చును.

ఆంధ్రదేశ వార్తలు

నరసారావుపేట

జులయి 17:— స్థానిక మరాబు వర్తకులు గౌరవమాజిస్ట్రేటు పొట్టిమూర్తి సదాశివయ్యగారు వారములోజులనుండి ప్రతిదినము 400 మంది పేదలకు జావకాయించి ఇచ్చుచున్నారు. (స్వ. వి.)

కాళహస్తి

జూలై 18:-నిన్నటిదినము కొత్తపేటలో ఆర్యవైశ్య సంఘం ప్రథమ వార్షికోత్సవం శ్రీ కొల్లా కాశీవిశ్వనాథం గుప్తగారి అధ్యక్షతనుజరుపబడెను. యం. పి. పాపన్నగుప్త గారు సభను ప్రారంభించిరి. పోటీలయందు గెలుపొందినవారికి బహుమతు లివ్వబడెను. (ఆ. వి.)

కోవెలకుంట్ల

జూలై 17:— కోవెలకుంట్ల పంచాయతీ బోర్డు పరిపాలన సక్రమముగా లేదను కారణముచే ఒక సంవత్సరం రద్దుచేయుచు ప్రభుత్వమువారు వుత్తరవు చేసిరి. శ్రీ నరసింహమూర్తి బి. ఎ. గారిని స్పెషల్ ఆఫీసరుగా కోవెలకుంట్ల పంచాయితీబోర్డుకు నియమించుటచే 15-7-42 వ తేదీన వారు చార్జి పుచ్చుకొనిరి. (స్వ. వి.)

భీమునిపట్టణము

జులయి 18:— స్థానిక గవర్నమెంటు హాస్పిటల్ మెడికల్ ఆఫీసరు డాక్టరు బి. సుబ్బరామయ్యగారు తెనాలికి బదిలీకాబడిన సందర్భమున ఆర్యవైశ్య సమాజంవారు తెన్నేటి సుబ్బారావు సభ్యులు పురప్రముఖులు కొందరుకలసి హైస్కూలులో గొప్ప అల్పాహారం దొసంగిరి. (స్వ. వి.)

పామర్రు

జూలై 18:—

స్థానిక విద్యార్థిసంఘంవారు నిన్న సమావేశమై నూతనసంవత్సరానికి శ్రీ డి. సుబ్బరావుగారిని కార్యదర్శిగను, మరి 6 మందిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనిరి. జిల్లా విద్యార్థిమహాసభ ఆహ్వానసంఘ అధ్యక్షునిగా శ్రీ, బి. సోమిరెడ్డిగారిని ఎన్నుకొనిరి. (ఆ. వి.)

చేబ్రోలు

తాడేపల్లిగూడెం, జూలై 20:—

ఇదివరకటెన్నికలు రద్దుచేయుటవలన ఖాళీ జరిగిన యెన్నికల్లో యీక్రిందివారు చేబ్రోలు గ్రామపంచాయితీ కోర్టున కెన్నుకోబడిరి:-

ఎలిశెట్టి వీరయ్య, ఎం. జియ్యన్న, పి. లక్ష్మీపతి, పి. రామయ్య, ఎ. అచ్యుతరామయ్య, వి. మల్లయ్య, కె. సత్యనారాయణమూర్తి, బి. వెంకయ్యగార్లు. (స్వ. వి.)

చాపిరేవుల

నంద్యాల, జూలై 19: -

ఇచటికి సమీపమునందు చాపిరేవుల గ్రామమునందు చెక్క చంద్రమ్మ అను ఒక రైతు, నిన్నటి పుదయమున తన ధాన్యపు పాతరను దెరిపించి, ధాన్యమును బయటకు తీయించుచుండగా, ఆ గ్రామీయులు కొందరు అరుదెంచి దౌర్జన్యముతో ధాన్యమును దోచుకవెళ్లిరని తెలియజేసెనని. (స్వ. వి.)

తెనాలి

జూలై 20:—గుంటూరు ఇంపీరియల్ బ్యాంకు హెడ్ క్యాషియర్ శ్రీ రాయబారపు కోటయ్యనాయుడుగారు పాత కొల్లు బ్యాంకునకు బదిలీగాబడిన సందర్భములో వారిగౌరవార్థమై తెనాలి వర్తకసంఘంవారు అల్పాహారవిందు గావించిరి. సభకు శ్రీ డా॥ గోవిందరాజు వెంకటసుబ్బారావుగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

రాచూరు

తాడేపల్లిగూడెం, జూలై 20:—

ఇదివరకు జరిగిన యెన్నికలు రద్దుపరచుటవలన, మళ్లీ జరిగిన యెన్నికల్లో యీక్రిందివారు రాచూరుగ్రామ పంచాయితీ కోర్టునకు యెన్నుకోబడిరి. బుద్దాల నాగయ్య, పెండ్యాల వెంకన్న, నారాయణనాగయ్య, జలిగల సుబ్బారాయుడు, కర్ణాటి వేంకటసున్న, బత్తుల చిట్టివీరయ్య, బీలి వీరయ్య, పమ్మిరెడ్డి వేంకటసుబ్బారెడ్డిగార్లు. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

జూలై 18:—నిన్న సాయంకాలము మునిసిపల్ కోర్టుమ్మ ఆది ఆంధ్రపాఠశాలకర్ద శ్రీ ఉండవిల్లి శంకర కోటీశ్వరరావుగారి అధ్యక్షతక్రింద సభ జరిగెను. పై పాఠశాల బాలురకు కావలసిన ఆటస్థలమును సంపాదింపవలసినదిగా మునిసిపల్ అధికారులను కోరుచు సభవారు తీర్మానించిరి.

శ్రీ కోటీశ్వరరావుగారు కాంజీవరం నిమిత్తము 30 రూపాయలను, ఒక బస్తా బియ్యమును యిచ్చిరి. (స్వ. వి.)

మద్రాసు రేడియోస్టేషన్ ఆంధ్రులకే ప్రత్యేకింపవలెను

ఆంధ్రదేశంలో రేడియోస్టేషను ఏర్పరుపవలెను

తెనాలి రేడియోశ్రోతల తీర్మానం

తెనాలి, జూలై 20:—

19-7-42 సాయంకాలము 5 గంటలకు తెనాలి నూతనాశ్రమములో కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారి అధ్యక్షతక్రింద రేడియో శ్రోతలసమాజము సమావేశమై ఈక్రింది తీర్మానములు యేకగ్రీవముగా గావించిరి.

1. చెన్నపురి రేడియోస్టేషనుతోబాటు ఆంధ్రదేశమధ్యమున నొక రేడియోస్టేషను త్వరలో యేర్పాటు చేయుటకు అఖిలభారతరేడియో అధికారవర్గమువారిని ఈసభ వారు కోరుచున్నారు—

2. అంతేదనుక చెన్నపురి రేడియోస్టేషను తెలుగు కార్యక్రమమునకే వినియోగించవలసినయా (అనగా తెలుగు సంగీతవిద్వాంసులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెను)

3. ఇప్పటి కెన్నిమారులో ఈ విషయములనుగూర్చి ప్రజలు అనేకసంస్థల ద్వారా తెలుపుకొనుచున్నను అఖిలభారత రేడియో అధికారవర్గమువారు ఉపేక్షించినందున ఆంధ్రులలో చాలా అసంతృప్తి బయలుదేరుచున్నది. గావున ఇకనైన వెంటనే పై రెండుతీర్మానములనుగూర్చి తగుశ్రద్ధ తీసుకొనుటకు ఈసభవారు కోరుచున్నారు. (ఆ. వి.)

కె. సి. గుప్తగారి అరెస్టు

హైదరాబాదు, జులయి 21:—

అణా గ్రంథమాలలో ప్రకటింపబడిన సుభాష్‌చంద్రబోసు జీవితమును నిజాం ప్రభుత్వమువారు నిషేధించిరి. ఆ గ్రంథ ప్రకటనవిషయమై ఆంధ్రాపబ్లిషింగు కంపెనీ యజమానులైన కె. సి. గుప్తగారిని హైదరాబాదు పోలీసు నిన్న అరెస్టు చేసిరి. శ్రీ గుప్తగారు హామీనుపై విడుదల గావింపబడిరి.

కేసు ఆగస్టు 3 వ తారీఖునకు వాయిదా వేయబడినది. (స్వ. వి.)

రాజంపేట

జూలై 18 — ఈయూర ప్రభుత్వమువారిచే జెచిరోర్టు నెలకొలుపబడెను. ఆ కోర్టుకు శ్రీ రాజంపేటసబ్ మేజస్ట్రీటుగారు అధ్యక్షులుగాను శ్రీ డా. లక్ష్మీనారాయణగారు, శ్రీ గుత్తా వేంకటరామానాయుడుగారు, శ్రీ ఆదెపరెడ్డిగారు, శ్రీ అల్లీసాహేబుగారు సభ్యులుగాను నియమింపబడిరి.

ఈనెల 18వ తేదినుండి కోర్టు మామూలు పనిచేయ నారంభించెను.

సిద్ధవటము తహసీలుదారు శ్రీ నరసిం రాజుగారు రాజంపేటతాలూకా తహసీలుదారుగా బదిలీజేయబడి చార్జీ పుచ్చుకొనిరి. (స్వ. వి.)

నూజివీడు

జూలై 18:—

శ్రీ మాడపాటి వేంకటేశ్వరరావు పంతులవారి విక్టోరియా పురమందిరము, శ్రీ రణి రామయ్యమ్మగారావు బహద్దరు వారి గ్రంథాలయముల వార్షికోత్సవము నిన్ననా జరిగినది. ఉదయం శ్రీ సిరిపెల్లి హరి బి. ఏ., బి. ఎల్. గారి ఆధిపత్యమున ఎన్నికలు జరిగినవి. సాయంకాలము శ్రీ బండా సూర్యనారాయణమూర్తి బి. ఏ., ఎల్. టి., డిప్యూటీ ఇన్స్పెక్టరు ఆఫ్ స్కూల్సు వారి ఆధిపత్యమున మహాసభ జరిగినది. శ్రీ యర్రోజు మాధవాచార్యులు, ఎం. ఏ., గారు "తెనుగు 'దేశ' కవితలు" అను విషయమును గూర్చియు, శ్రీ దళిత సూర్యప్రకాశరావుగారు "పోతరాజు" అనువిషయమున గూర్చియు ఉపన్యాసములు నొసంగిరి. (స్వ. వి.)

గుంటూరు

గుంటూరు, జూలై 20:-నిన్న సాయంకాలము పురపాలకసంఘపు భవనములో గుంటూరు పురపాలకసంఘపు ఉపాధ్యక్షులు శ్రీయుత పి. వెంకటప్పయ్యగారును, పురపాలక సంఘ సభ్యులును పురపాలక సంఘాధ్యక్షులైన రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయపు సెనేటు మెంబరుగా ఎన్నుకోబడినందున పౌరులకు "టి" పార్టీ నొసంగిరి.

జులయి 19:— నిన్న సాయంకాలము ఆంధ్రక్రైస్తవ కళాశాల భవనములో అభ్యాగతుల సంఘపువారు రిటైర్డు ప్రిన్సిపలు గారైన శ్రీయుత వి. సి. హెచ్ జానుకు ప్రభుత్వము వారు కేసరీ హింద్, పతకము ప్రసాదించిన సందర్భమున "టీ" పార్టీ నొసంగిరి.

శ్రీయుతులు పాలపర్తి రామమూర్తి, మంత్రిప్రగడ సాంబశివరావు (రిటైర్డు లెక్చరరు) శ్రీయుత జానుగారిని ప్రశంసించుచు మాట్లాడిరి. (స్వ. వి.)

మామూళ్ల పద్ధతి అంత మొందవలెను

ఆహార ఉత్పత్తి అధికమగుటకు ఇది అవాంతరంగ వున్నది

ప్రభుత్వానికి ఒక రైతు విజ్ఞప్తి

తెనాలి, జూలై 17:—

శ్రీ నన్నపనేని వెంకట్రావుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ యుద్ధకాలంలో బియ్యం దిగుమతి అయిపోయినందున బియ్యం ఎక్కువగా పండించవలసిన అవసరం కల్గింది. ప్రభుత్వం కూడా గుర్తించింది. బంజరుభూములు వ్యవసాయానికి యిస్తానన్నది. ఆఖరుకు గవర్నమెంటు బిల్డింగ్స్‌లోని ఖాళీలలోకూడ పంటలు పండిస్తామన్నది. ప్రభుత్వస్వయంసాయక రైతులకు ఎట్లా సహాయపడటానికి వీలవుతుందో కనుగొనటానికి యీరాజధానిలో సంచారము చేస్తానని విన్నాను. ఎందువలననో అటువంటిదేమీ జరుగలేదు. ప్రతి చిన్న రైతుకు విత్తనములు, ఎరువులు కొనుక్కొనగలందులకు రెండు వాయిదాలలో తీర్చుకొనే మరతుమీద అప్పు యిస్తానని గవర్నమెంటు ప్రకటించింది. యిదంతా మాస్తే పంటలు ఎక్కువగా పండించటానికి ప్రభుత్వము రైతుకు బాగాతోడ్పడ నిశ్చయించిందని సంతోషిస్తున్నాం. కాని, ఆచరణలో ప్రభుత్వోద్యోగులు రైతుకు వుపయోగపడతారా అనే సందేహం మాత్రం వదలటంలేదు.

వర్షానికి కరవు

నాట్లువేసే తరుణం వచ్చింది. వర్షము కొఱకు రైతు ఎదురు చూస్తున్నాడు. కాని యుద్ధమునూలమున కఱవు అయిన వస్తువుల జాబితాలో కెక్కింది వర్షంకూడ యిప్పుడు రైతునెదుర్కొన్న సమస్య చేను ఎలాతడికి, నాటు వేయాలా అని. ప్రతి సంవత్సరము యీకాలానికే నాట్లు పూర్తిఅయ్యే కొన్ని గ్రామాల్లోకూడ చేలు తడవలేదు. యీదమనంలో రైతుకు కలిగేయిబ్బందులు ప్రభుత్వ దృష్టిలోనికి తీసికొని రావటమే నా ముఖ్యోద్దేశము.

మామూళ్లు

రైతు యీరోజున కాల్వలమీద ఉండే మైలుజవానుకు కూడ లొంగవలసివస్తుంది. గ్రామస్థులంతా కలసి కొంత మామూలు రూపముగా చెల్లించవలసి వస్తుంది. యీ మామూళ్లు చెల్లించని నాడు పెద్దకాల్వలు నీళ్లు వలె ప్రవహించుచున్నా, పంటకాల్వలుమాత్రం నీళ్లులేకుండా ప్రవహిస్తూఉంటాయి ఒకొక్కచేను తడవటానికి కొన్నిరోజులు పడుతుంది. రైతు చాలా యిబ్బందులు పడతాడు. ఎట్లాఅయితేనేం వర్షసహాయమువలనగాని లేక అతిప్రయాసతో యీకాల్వనీరుతో నైతేనేమి నాటువేస్తాడనుకొందాం. సకాలంలో నాటుపడనికారణంచేత తక్కువ పండుతుందనే విషయము కూడ వదలిపెట్టాం. నాట్లు వేసినతర్వాత చేలోకి నీరు ప్రవహించితే మొక్కలు తేలిపోతాయి. యీఅవకాశము తీసికొని పంటకాల్వలు పూర్తిగావదలుతారు. రైతు పై నాటు వేయాలిసి ఉంటుంది. యిటువంటి బాధలేకాదు రైతులు పడేది. కొంలిమంది కాల్వలకు గట్లుకొట్టి చేలు తడుపుకొంటారు. మామూళ్లు యిచ్చినవాడు వారిని యి వేమీ చేయవు. లేకపోతే వీధారమనో యింకేమో వనో పండిన పంటమాత్రం భర్చులకుకూడ సరిపోదు.

ప్రభుత్వబాధ్యత

ఈ సంవత్సరము ప్రభుత్వోద్యోగులంతా గంట ఎక్కువగా పండించటానికి రైతులకు తోడ్పడేటట్లుచేసే బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. అట్లాచేయాలని గవర్నమెంటు సర్కులర్లు పంపినంతమాత్రమున లాభము లేదు. ప్రభుత్వము తమక్రింది ఉద్యోగస్థుల వద్దనిని కనిపెట్టిఉండాలి. అలవాటు పడ్డ నాళ్లు, మామూళ్లు మానడం కష్టము. ఏమైనా అటువంటివి జరిగినప్పుడు రైతుఖిర్యాదు చేస్తే న్యాయము కలుగుతుందనే ధైర్యాన్ని ప్రభుత్వము క్రియారూపంగా చూపించాలి. యీసంవత్సరముకూడ అక్కడక్కడ రైతు యీ మామూళ్లయిబ్బందులు పడుచున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వము పంటలు ఎక్కువగా పండించాలన్న పట్టుదల కల్గిఉంటే తప్పకుండా రైతుకు పై యిబ్బందులు కల్గకుండా చేయాలి. త్వరగా చేలు తడవటానికి వీళ్లు కల్గించాలి.

ఆంధ్రమహాసభ ఎన్నికలు

గడువుకాలం ఇక పొడిగింపబడదు

బెజవాడ, జూలై 23 —

ఆంధ్రమహాసభ స్థాయిసంఘం ఎన్నికల్లాపత్రిల నిర్మాణానికి ఈ నెల 31 వ తేదీ కడపటి రోజుగ నిర్ణయింపబడినదనియు, ఆ గడువు తేది మరల పొడిగింపబడదనియు కావున ఆ తేదీలోపుగ జిల్లాపత్రిల నిర్మాణము పూర్తికావలె నని ఆంధ్రమహాసభ వ్యవహర్త ఒక ప్రకటన గావించుచున్నారు.



"ప్రతి యువతీ లక్స్ టాయ్‌లెట్ సబ్బుతో తన దేహాన్ని కోమలంగాను, నిర్మలంగాను ఉంచుకోవచ్చు." అంటూ చెబుతోంది. "దుద్దుకుంటే వచ్చే ఆ పల్చటి నురుగుకి లోపలికి జొచ్చుకొనిపోయే శక్తిఉంది కాబట్టే లక్స్ టాయ్‌లెట్ సబ్బు మృదువుగాను, నిష్కళంకముగాను ఉంచుతుంది. అది పంటిమీద అణు మాత్రమైనా దూళిగాని, మురికిగాని లేకుండా శుభ్రపరచి లావణ్యాన్ని చేకూరుస్తుంది."

లక్స్ టాయ్‌లెట్ సబ్బు

LTS. 64-172 TL LEVER BROTHERS (INDIA) LIMITED

ఉచితము

ఆర్టుఫోటోల ఆల్బం

మంచిపోజులలో అందవతులైన స్త్రీచిత్రపతుల ఆర్టు ఫోటోలు 5 అణాలు తపాలాబిళ్లలకు పంపబడును. దీనితోపాటు రు. 2-8 ఖరీదుచేసే ఒక తులము కెమికల్ బంగారుగూడ ఉచితముగా పంపబడును.

AMERICAN CORPORATION,
(A.F.t.M.) Post Box 232, Lahore. 9(2-94)



శ్రద్ధవహించుము...

అనారోగ్యమును కలుగజేయు చెడు పదార్థములనుండి నీ శరీరమును శుభ్రముగా నుంచుము.

బొగ్గుకరమను దగ్గుకు కారణమై, కంఠనాళములను శ్వాసకోశములను నొప్పిచేయు అంటువ్యాధుల నుండి రక్షించుకొనుము.

సమస్తవిధములయిన దగ్గులకు గ్లైకోడిన్ టెర్పినహైడ్రేటు వాడుము. ఇది వ్యాధిగల తావులందు ఆమోఘముగా పనిచేయును. ఇందలి, ఉపశమించి నయము చేయగల ఔషధ రాజములు వెంటనే గుణమునిచ్చి, దగ్గును పూర్తిగా నిర్మూలించును. ఎల్లప్పుడు ఒక సీసా యింటిదుండుము.

Alembic
గ్లైకోడిన్ టెర్పినహైడ్రేట్
దగ్గును ఉపశమించి నిర్మూలించును

అలెంబిక్ కెమికల్ వర్క్స్ లిమిటెడ్ బరోడా

(అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగ్ యేజన్సీ మద్రాసు)
52, లెలంబుజై రోడ్, మేల మెయ్యూరు, చెంగల్పట్టు.

A. L.-132.

ఇచ్చటి వాస్తవ్యులు దరఖాస్తులేమి నవసరములేదు!

జపానువారు స్వాధీనం చేసికొనిన చైనాలోని వ్యాపార ప్రపంచంలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండ చైనా వారిని జపానువారు ఉద్యోగముల నుంచి తొలగించారు. ఇప్పుడు చైనాలో చీనా పారిశ్రామికవారులు లేరు, చైనా సావులూ లేవు. ఉద్యోగాల్లో చైనావారు లేరు; గుమాస్తాలు లేరు; పైపుచేయువారు లేరు. తుల్లుతుదక బజార్ల వెంబడి తిరిగి అమ్ముకొని జీవించే చైనావారు గూడ లేరు. ఇవన్నియు జపానువారి స్వాధీనమై యున్నవి. ఇవి వారికి యుద్ధ ప్రతిఫలములు. జపానువారు వచ్చినప్పుడు ఇదే జరుగుతుంది.

ఇది ఇండియాలో జరుగువరకు నీవు చూస్తూ ఊరుకొనవద్దు. మన రక్షణశక్తిని బలపరచుకొని మన గెలుపు నిశ్చయమగువరకు ప్రతి వ్యక్తి యొక్క (స్త్రీగాని, పురుషుడుగాని) సహాయ్యము కావలసియున్నది.

జపానువారి నెదుర్కొనుటకై దేశీయ యుద్ధరంగమును తయారుచేయుడు.

మీరు సన్నపడి

చిక్కి, అలసిన చో ఈ టానిక్ ఆహారము అధిక పోషణ నిచ్చును

మీరు సన్నగాను, బలహీనంగాను నుండుటకు కారణము మీ శరీరమునకు అవసరమైన కొన్ని ఖనిజ లవణములు, విటమిన్ల పోషణ లేకపోవుటవలననే. అందు వలననే అమోఘమైన టానిక్, ఆహారము కలసిన యిది ఒక వరప్రసాదము. ఇది మీకు అనుదినము సరియైనవాళ్లలో యీపదార్థములను చేకూర్చును — ఆరోగ్యమునకు, బలమునకు అమూల్యమయినది — జీవితమునకే అమూల్యమయినది వైకల్పులోని ఆహారపదార్థముల విలువ అమోఘమైనది. ఉదాహరణము,

ఒక్క వారములో

...133 గుడ్లలో నుండునంత లోహము,
...15½ పౌ॥ నారింజలలో నుండునంత కాల్షియం.
...28 పౌ॥ వెన్నలో నుండునంత భాస్వరం,
...7 పింటుల పాలలో నుండునంత విటమిన్ 'బి'

వైకల్పులో ముఖ్యమైన 12 ఖనిజ లవణములలో 9 ఖనిజ లవణములు అయోడిన్ ఆహారము, విటమిన్ 'బి' యును కలవని తెలిసికొన్నచో మీకు చేకూర్చు అధికబలమును మీరే కనుగొనగలరు.

ఈ ఖనిజములన్ని మీ దేహములోచేరి క్రమేణ దానిని బలపర్చును. మీకు బలము పట్టును. నరములు నిశ్చలముగా నుండును. అలసట, సతువగా మారును... బలహీనత, బలముగా మారును. కొత్త ఆరోగ్యమునకు మీరు మార్గదర్శకు కనుగొంటారు.

వైకల్పును నేటినుండే నేవింపుడు.

ఉచితము! "క్రొత్త ఆరోగ్యమును సత్తువను, బలమును పొందు పట్లు" అను పుస్తకమును వ్రాయబడును. ఉచితము.

ముల్లర్ అండ్ పిప్సు (ఇండియా) లిమిటెడ్, Dept 5331 L 7. 15, సంకురామచెట్టి వీధి, మద్రాసు. Vikelp.

మహాసూర్యోపరి పైత్యరోగాలకు హంచిది తు॥ 1-కి రు. 5.

ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

ఒరిస్సా ఆంధ్రుల త్రిశంకు స్వర్గం

రాష్ట్రీయ స్వాతంత్ర్యములేను - వైజ్ఞానిక స్వాతంత్ర్యములేను

ఆంధ్రరాష్ట్రం తుత్తునియలు గావింపబడుటను ప్రజలు సహింపరు

గంజాం కోరాపుట్టి ఆంధ్రమహాసభలో

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షోపన్యాసము

(స్వకీయ విలేఖరి)

బరంపురం, జూలై 25:—

నేటిదినం ఇచ్చట సమావేశమైన గంజాం కోరాపుట్టి ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారొసంగిన అధ్యక్షోపన్యాసము నందలి ముఖ్య భాగము లీ దిగువ ప్రకటింపబడినవి:—

ఆంధ్రరాష్ట్రం సిద్ధింపకుండుటకు కారణాలు

ఆంధ్రులు ప్రధమోత్సాహులనియును, వారిపట్టుదలలో భంగ మేర్పడుచున్నదనియు, ఆంధ్రుల యుత్సాహము నిండిన జల్లెడలో నీటివలె నిరర్థక మనియును, ఆంధ్రుల యుత్సాహము తొటియాకుల తంపటవంటి దనియును, ఆంధ్రేతరులేమి, ఆంధ్రులేమి యనుకొనుచుండుట యనుభవమును బట్టియే యని తలంచెదను. విజ్ఞానముండియు, పటుత్వ మండియు, ఉదార ముండియు, ధైర్యముండియు, సమర్థత యుండియు, దేనిని పుష్పాంగించగల చరిత ముండియు ఆంధ్రులు వెనకబడి యున్నారనుకొనుటకు కారణమేమై యుండవచ్చును? ఎవ్వరికిని తెలియని విధమున తమిళనాడు యింకొక నిదర్శనము ఆంధ్రోద్యమము గాంభీర్యముతో, ఉత్సాహముతో, ఉత్తేజముతో ప్రారంభమాయెను. రాజకీయ విభేదము లేక ప్రముఖు లందరును ఆ యుద్యమమునకు చేయూత నొసంగిరి; పరపడిరి; ఆంధ్రతేజమును వెల్లించిరి. తరువాత కాంగ్రెసుప్రబోధము వేరుమార్గముల ననుసరించిన యనంతరమున కాంగ్రెసునకును కాంగ్రెసేతరులకు వైషమ్యము లేర్పడుట యొకకారణముగ: అభిన్న భారతీయమైన కాంగ్రెసు ఉద్యమ మాదేశించు 'ప్రదేశ రాష్ట్రీయమైన ఆంధ్రోద్యమము దృక్పథము నాశక స్మృతిలో నిల్వక తెరచాటునకు పోవుట రెండవ కారణముగ: కాంగ్రెసులోని పామరాసభ్యు డెవ్వడుగాని ఆంధ్రోద్యమముపట్ల విపరీతాభిమాన ముంచగూడదను కాంగ్రెసుశాసనము మూడవకారణముగ: ఆంధ్రరాష్ట్ర సంపాదన స్వామ్యము ఒక్క రాజకీయపక్షముదే యని తలంచి తదితర రాజకీయపక్షముల నస్పృశ్యులనుగా జూచుట నాల్గవ కారణముగ; వివిధరాజకీయములవారు ఆత్మాభిమానమును పురస్కరించుకొని దూరముగ నుండుట అయిదవ కారణముగ, ఆంధ్రోద్యమము జవముడిగి, బిటిషు రాజకీయ పక్షుల దృష్టిలో లవమై, పేలవమై పోయినదన్నమాట అందరెరింగినదే.

ఆంధ్రదేశాన్ని తుత్తునియలుగ నొనర్చుట

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము దూరమైనను ఓర్పు జెందియుండుము, గాని, ఆంధ్రరాష్ట్రము తుత్తునియలు గావింపబడుచున్నప్పుడు, ప్రదేశములను భిన్న మొనర్చి ప్రజలను దూరమొనర్చు సంస్కరణములు పెరుగుచున్నప్పుడు మనము ఓపికపట్టియుండజాలము గంజామాంధ్రులకు గరళముబోసిన ఒరిస్సా రాష్ట్ర నిర్మాణమువలన గల్గిన అనర్థములు మెండుగుచున్నవి. కఱవునకు దోడు అధికమాస మేర్పడినట్లు, గంజామాంధ్రులను విడదీయుటయేగాక పడద్రోయుటగూడ యేర్పడుచున్నట్లు మీరు అనుభవించుచున్నారు.

గంజాంజిల్లా పూర్వగాథ

ఈ సందర్భమున మీ పూర్వగాథను కొంత స్మృతికి దెచ్చుకొందము. ఉత్కళ రాష్ట్రాంగ భౌష్టవమునకై ఆంధ్రరాష్ట్ర ముఖ్యాంగమును ఛేదించి అంటగట్ట ప్రయత్నించుచుండినప్పుడు మన దేశీయులలో ప్రముఖులు యేకగ్రీవముగ నట్టిప్రయత్నము నధిక్షేపించిరి. ప్రబలప్రయత్నములు గావించిరి. ప్రయత్నములను సాగించుటకై సాహసములనుదాటి సాహసించిరి. మద్రాసు ప్రభుత్వము వారుగూడ నట్టి యనుగ్రహచ్ఛేదనము నధిక్షేపించిరి; కాని ప్రయత్నములు వ్యతిరేకఫలముల నొసంగెను మాటలచేతనే కురులు, ధూపతులు, శామినులు, వరదులు పురంబులు, సుఖబు లిచ్చుటట్లు, విదేశీయ రాజకీయ వేత్తలు ఆంధ్రజనులనే దత్తగానించినారు. ఈ యంటు అతకదు తొలుతనే రాజకీయ జ్యోతిష్కులు హెచ్చరికలు బల్కిరి.

ఓడెన్నలుగారి అభిప్రాయం

బొప్పాసమితి (1932) అధ్యక్షుడయి 'ఓడెన్నల్' గారిట్లు జెప్పిరి:—

"భాషయు జాతియు కలకాలముండునవి. జనాంధారుని మనోవృత్తికి అవి కడుముఖ్యములయినవి. జనసంఖ్యాధిక్యగలదు రాష్ట్రీడను అని ఆయా రాష్ట్రములు సగర్వముగ బలుకు పలుకులు మనసోట రాసోచ్చాయెను నిజాము నిరాదరణలో మద్రాసు మాంద్యములో, ఒరిస్సా ఓరిమిలేమిలో మను నిర్వీర్యుల మసుచున్నాము. అసలాంధ్రులకు ఒరిస్సా ఆంధ్రులుగాని ఒరిస్సా ఆంధ్రులకు అసలు ఆంధ్రులుగాని నిరుపయోగముగా పరిణమించినాము.

'విశాలాంధ్రవాణి'

"విశాలాంధ్రవాణి" ని మీ నగరమున ప్రారంభించుటకు సాహసించినవారికి నా యభివాదములు.

నీ పత్రిక ముఖ్య సాధనముగా మీ రెంచుకొనక తప్పదు.

ప్రజల ఇబ్బందులు

శాసనసభలో దామాపా ప్రాతినిధ్యము లేకపోవుటవలన మీ పక్షమున వాదించువారిగాని సమర్థించువారు గాని లేరు. ఇతర వేతనల నూరింటినుండి యొసంగిన నూరు ఉపన్యాసములకంటె శాసనసభాధ్యక్షులయిన ఒక్క ఉపన్యాసము బలవత్తరము. ఎనుబది లక్షల జనసంఖ్యకు 56 స్థానములు శాసనసభలో నిర్ణీతమైయుండగా, నలభై లక్షల ఆంధ్రులకు 4 స్థానములైనను నుండకపోవుట గమనార్హము. తెలుగుగ్రామములలో ఓఢ్రులను మాత్రము నేర్పుచు, తెలుగు నేర్పుటకు అవకాశములను మరిచుట మిక్కిలి పక్షపాతము. ఓఢ్రులుండలగులకు తెలుగు ఒరియా భాషలను దెలిసినవారిని నిర్బంధముగ నేమిచ్చు, తెలుగు ప్రాంతములకు తెలుగుగాక ఓఢ్రభాషనే తెలిసిన అధికార్లను నియోగించుట అశాస్త్రీయము ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఒరియాకు తగినస్థాన మిచ్చినను, పాట్నా విశ్వవిద్యాలయములో బెంగాలీ, పుష్టుభాషలకు స్థాన మిచ్చినను తెలుగున కయ్యకపోవుట పేరొక కష్టము. డామిసైల్ సర్టిఫికేట్లనుగురించి మరొక కష్టము. ఈ కష్టము లన్నియును ఆందోళనము వలనను, ప్రభుత్వమునకు సాయకారము మూలమునను తీర్చుకొనదగినవనియే నా తాత్పర్యము.

ఆందోళన మొనర్పవలెను

అవకాశమున్నప్పుడెల్ల ఆందోళన మొనర్చి మన హక్కులను స్థిరపరచుకొనవలయును. లేనివానిని సంపాదించుకొనవలయును అవకాశములను గోల్పోవు వాడు కూడ నున్నాడు, ఆంధ్రరాష్ట్రమని మనకిప్పటికె దూరగులగు. ఆ పేరునకు మన మెట్లు వలదో మీరే యూహించుకొనవలయును. ఆ దూరమును పోగొట్టుకొనుటకు మన మందరము నడుము గట్టుకొని పనిచేయవలయును. మీ రందరందుకు సిద్ధముగ నున్నారనియే తలంచెదను. దైవ మాశీర్వదించక మిన్నకుండదు.

హరిజన సమస్యలు

గాంధీజీతో ఆంధ్ర హరిజన నాయకుల సంప్రదింపు

(ప్రత్యేక విలేఖరి)

వార్ధా, జూలై 22:—

శేషుల కూర్మయ్య యం. యల్. ఏ,డి. గోవిందదాసు యం. యల్. ఏ. (ఆంధ్ర రాష్ట్ర సవర్ణజాతి సభాధ్యక్షులు), యస్. నాగప్ప, కసుమ ధర్మన్న గార్లు వాగ్పూరులో జరిగిన అఖిలభారత సవర్ణ జాతి మహాసభకు వెళ్లుచు వార్ధాలో దిగి, హరిజనులకు సంబంధించిన విషయములను గూర్చి, సుమారు గంటసేపు గాంధీజీతో సంప్రతించిరి. కొన్ని ప్రశ్నలకు సమాధాన మిచ్చిరి. మిగిలిన ప్రశ్నలకు, హరిజనపత్రికలో సమాధానముల నిచ్చెదనని గాంధీజీ జెప్పిరి.

ప్రశ్నలవివరము

భవిష్యత్ భారత రాజ్యాంగ విధానములో హరిజనులకు గల స్థానము గూర్చియును, కాంగ్రెసు, ప్రభుత్వములకు సంబంధించి యితీ మొదలు స్టేటు కవున్నిలువరకు, హరిజనులకు జనసంఖ్యనుబట్టి ప్రాతినిధ్యము నివ్వవలయుననినపుడు యివ్వమనియు, సలహా యిచ్చెదరా అని వారు అడిగిరి.

కాంగ్రెసు హరిజన యం. యల్. ఏ.లు యితర కాంగ్రెసు హరిజనులు, యితరవంటి విషయములో స్వతంత్రులుగా ప్రవర్తింపవచ్చునా అనియు, లేక కాంగ్రెసుపక్షు నిబంధనలప్రకారము ఆంక్షయుండునా అనియు, హరిజనుల యభివృద్ధి విషయములో వారికి స్వతంత్ర ముండుట ముఖ్యావసరమనియు, వారు వాదించిరని తెలియుచున్నది.

గాంధీజీ, కాంగ్రెసు హరిజనులు, యితర హరిజనుల యం. యల్. ఏ. లు, వారిసంఘాభివృద్ధి విషయములో స్వతంత్రులుగా ప్రవర్తించుటకు ఎట్టి అభ్యంతరము లేదని చెప్పిరనియు, యీ విషయమునుగూర్చి, హరిజన పత్రికలో వ్రాసెదననియు చెప్పిరని తెలియుచున్నది.

శ్రీ కళా వెంకట్రావుగారు

చెన్నపురి, జూలై 25:—

ఆం. రా. కాం. సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ఇవాళ మెయిలులో మద్రాసు వచ్చారు. ఇవాళ లేపు పట్నంలో ఉంటారు.

20 సం॥ యువకునికుండు దేహదార్ఢ్యము నాకున్నది.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను."

—కాంగ్రెస్ డెల్హీ.

పరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు వ్రాసి అన్నివిషయములలోను సంతృప్తినివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రింద "దేశ ఉపకారిక్," యిటీవల, పండిట్ ఠాకూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మాను గారగు ఖలీఫా హయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణ ప్రకటించెను. ఒక ముసలిగొల్లవాడు క్వలాతికొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దాని ఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి పదరు ఆ మోఘమగు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి నిరాశజెందక వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడిన వ్యాధిపీడితులు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని నిర్ధారణగా తెలియపర్చిరి. ఒక్కవారంలో వారి వర్చస్సులబివర్ణముగా మారెను. మూడు వారములలో తత్వమంతయు మారిపోయెను. పూర్తిగా 40 రోజులు సేవించినతర్వాత పూర్తిగా ఆరోగ్యవంతులై తూకము హెచ్చి ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపొర, రొమ్ము పడిశము, లివర్ అండ్ స్లీప్లక్ వ్యాధులు, అతిమూత్రము పగిలాలను స్త్రీల లల్యకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి. సూపరింటెండెంటు, పెరియార్ డాం జాక్‌విల్లా (మద్రాసు) మహాశక్తిదాతవాడుటవల్ల నాటుమందులలో తనకుగల నమ్మకము పోయినదనియు, కే. ఐ. కురక్, సోవాస్కోటియా (మలయా) తూకములో 12 పౌ॥లు హెచ్చెననియు తెలిపియున్నారు. రంగూన్‌లోని కే. కే. దత్తగారు చరకాల మూలవ్యాధినుండి విముక్తి జెంది 8 పౌ॥ల తూకము హెచ్చెన. భోపాల్ రాజకీయ బాలాకాండ్ యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపెను. గౌతేనయందలి డా॥ రామేశ్వర్ దయాల్ వైద్యగారు తను యీ ఔషధమును 330 మందికి జయప్రదముగా వాడినట్లు తెలిపియున్నారు. బరీలీ యందలి ఆర్. యస్. గారు తనకు అతిమూత్రవ్యాధి నిమ్మళించినదనియు, ఆఫ్రికాలోని ఆర్ యస్. నందసి గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదనియు వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు కే. బి. సి. హెచ్. కుసిమహమ్మద్ రాజా బహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, సెక్రటరీ ఆఫ్ రాజపురం పలాం ఆఫ్ సిలోన్. మైసూరు స్టేటులోని యం. కృష్ణస్వామి, గుంటూరుజిల్లాకోర్టు కే. గోపాలకృష్ణ దూలాలోని డాక్టర్ అబినాష్ చంద్రచక్రవర్తి, బారిసాల్, నలినీకాంత, ఆయుర్వేదాచార్య, లేడీ డాక్టరు సుశీల, డెక్కాలోని సుందరీదేవి, మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దానిపేరు ప్రక్రియ మాత్రేతో. ఇండియా గవర్నమెంటువద్ద రిజిష్టరు కాబడియున్నది.

మహాశక్తిదాత 40 దినములు సేవించవలసినదని మేము అందరికి శిఫార్సు చేయుచున్నాము.

అది తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్ల నాభి, 1½ మాష ఎత్తుభీమసేని కర్పూరము కల్పినూరి ఘృతకుమారి రసంలో కల్పర శేర్ల పిడికలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం హరితాళవర్కి, 1½ మాష భీమసేని కర్పూరముతో కల్పి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒక తులం సుద్ధిచేసిన పాదరసము 1½ మాష భీమసేని కర్పూరముచేర్చియు నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం 1½ మాష భీమసేని కర్పూరముచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గుబిధములు తిరిగి నాల్గేసిసార్లు పుటము వేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. ఈ రీతిగా తయారుచేసిన దానికి సమతూకములో ఎండబెట్టిన "ఇంద్రబాధు" చేర్చి, దీనినంతయు ఇనుపపెనముమీద కాల్చవలెను. "ఇంద్రబాధు" మనిని తీసివేయవలెను. మందును మెత్తగానూరి దీనినొకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీయవలెను. అప్పుడు మందు ఉపయోగమునకు సిద్ధముగా నుండును. మందు బాగా ఎర్రగానుండును. ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధము రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలియగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. ఈఔషధమును మీరు స్వయముగా తయారుచేసికొనజాలనిచో దిగువఅడ్రసునువ్రాసి తెప్పించుకొనవచ్చును. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-12-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరువ్వారాగాని, లేక పోస్టల్ అర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)
our Branches: H O. Shahjahanpore,
1. Sirki Mohal, Cawnpore
2. Khari Baoli Delhi
3. Dashaswamedh Road, Benares.

పైనగరములలోనివారు ఆయా బ్రాంచిలందు మందును కొనవచ్చును.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

నెరసిన వెండ్రుకలు పోగొట్టుడు.

వెండ్రుకల రంగులో కాదు. మా ఆయుర్వేదిక్ "శిశిరంబీవని" (సెంటెడ్) నూనె తెల్ల వెండ్రుకలను శాశ్వతము నలుపుగా మార్చును. నష్టపోయినవో తెండికంతలు ఖరీదు వాపసుకు గ్యారంటీ. కొద్దిగా నెరసిన వెల రు 2/- హెచ్చుగా నెరసిన రు 3/-లు. తలంతా నెరసిన రు 4/-.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHDHALAYA,
No. 44 P. O. Warisaliganj (GAYA).

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి

హెడ్ ఆఫీసు: ఏలూరు.

శాస్త్రీక్తమైన, గుణవంతమైన సనాతన ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

గర్భ బహిష్టు

నివారణకు, దంపతి-నభ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, మలభయమైన ప్రసవము, 24 గం॥లలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. శాంతాన్నకూడ తీసికొనవలెను. ప్రత్యేక రిజిష్టరు మార్కు కరపత్రమును చూచుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaigurl)
Branch:70. CORNWALLIS ST, Calcutta.

తేజోపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిలేచనమును చక్కగా కలిగించును. 1కి॥ డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

సి. శి. ఏ. అండు కంపెని, No. 2.
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిలా



SELLER'S LOTUS HONEY

సెల్లర్సు లోటస్ హనీ

కంటిజబ్బు లన్నింటికి, కాటరాక్టు, పైత్యము అమోఘమైన చికిత్స. ఇమిస్టు లందరివద్ద దొరకును. పుస్తకము ఉచితము. అనుకరణములు జాగ్రత్త—సెల్లర్సునే కొనుడు.

స్పెన్సర్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు



ఎట్టి పరిస్థితులలోనైనను ఎక్సైడ్‌నే వాడుడు

Exide

స్పార్కు చేయుటకు & లైటుకు

Local Agents:— (653)
THE GENERAL ELECTRIC CO. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road Madras,
& at Bangalore, Coimbatore & Hyderabad.



చెరకుపంటదారు: మీ రెవరికొరకైనా నిరీక్షిస్తున్నారా? ఉక్కుప్రతినిధి: లేదు, ఈ సుశ్లిష్టమైన చెరకుపంటను చూచుచుంటిని. వీటినుండి చెరకుపానకము వచ్చుటకు అవి త్వరలో నా వాడియైన ఉక్కుకత్తులకు క్రష్టర్లకు, క్రెషర్లకు లోనయి ముక్కలుముక్కలుగ అగుటకు సిద్ధముగా నున్నవి. తరువాత, వ్యాక్యుంపాన్సుకు పోవును. అప్పటినుండి తుదివరకు నేనే ముఖ్యముగా గోచరించుచుందును.

చెరకుపంటదారు: అట్లాగా! మీకు పంచదార గురించి చాలా బాగా తెల్సునులాగుందే!

TATA AND SCOB

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటితము.

PERSONAL

నాడ్రయినరు పీబరు, అతనికొడుకు మరియు నీరాస్వామి అతనిభార్య లీడ్జీ, అతని కవలకుమార్తెలు రాణి, లక్ష్మీన్, అతనికొడుకు అప్పారావుగార్ల క్షేమ సమాచారముల గురించి ఎవరైనను తెలుపగలిగినచో చాల సంతోషించెదను. వీరు మే 5-వ తేదీన మ్యిత్‌కీలాలో వదలి వేయబడిరి. ఇండియాకు బయలుదేరియున్నారని తెలిసినది. నా అడ్రసు:— Mrs. F. Musgrave, St. Martha's Hospital, Bangalore City

కావలెను

మా షోరూములలో మెడికల్ బూట్ లనద్ద నెలకు రూ. 20/-లజీతముపై స్టాల్ అసెండర్లు కావలెను. రూ. 25/-ల డొక్కమును డిపాజిట్టు చేయవలెను. వివరములకు:—మానేజరు, లీగ్ ఆఫ్ రిక్రియేషన్. 286, మింటు స్ట్రీట్, మద్రాసు.

నోటీసులు

బెజవాడ యిస్లాంపేట కాపరస్థులు

అబ్‌కారీ కంట్రాక్టరు (Abkari Contractor) రావుల రంగయ్యగారికమ్మ డ్డ చన్నయ్య ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.

నాది మొదట నెల్లూరుజిల్లాదర్శి తాలుకా దొనకొండు రైలువే స్టేషన్ గ్రామమై వున్నది. అప్పటిలో నేను కడు బీదస్థితి యందువుండుటచే జరుగుపాటు చాలక షుమారు 35 సంవత్సరముల క్రిందట నేను బెజవాడ గ్రామం వచ్చి వర్కింగు పార్టనరు (Working Partner) గా చేరి కష్టపడి క్రమేణ స్వార్జితముగా కొంత ఆస్తిని సంపాదించుకున్నాను. నాకు యిప్పుడు వుండుకున్న యావత్తు స్థిరచరాస్తులు నా స్వార్జితపు ఆస్తులు అయివున్నవి. నాకు యెవ్వరిదైనా పితరీయమైన ఆస్తి లేదు. నా రెండవ కుమార్డు అయిన రావుల రంగనాయకులు అనే మేజరు కుమార్డు దుస్సాంగత్యముల వల్ల నేను చెప్పేమాటలు వినక యితరుల ప్రోత్సాహముచేత తప్పుత్రోవలను నడుచుచున్నట్లు నాకు తెలియుచున్నది. సదరు రంగనాయకులకు యెవ్విధమైన స్థిరచరాస్తులు లేవు. సదరు రంగనాయకులు జరిపే యెవ్విధమైన చర్యలునన్ను గాని నా స్థిరచరాస్తులను గాని బైండు చెయ్యజాలవని అందరికి తెలియజేయడమైనది.

రావుల చన్నయ్య.

మదనపల్లె డి॥ ము॥ కోర్టులో

ఆ. నెం. 183-42

I. A. 427/42 I. A. 435/42

వాద్లు:—లంకోతల చెంగయ్యపగైరా,

ప్రతివాద్లు:—పేకు కాజామియ్యాసాబు వగయిరా.

పై నెంబరులోని వాద్లు యీదావా వార్లతరఫున, చిన్నగొట్టిగలు గ్రామంలోని హిందువు లందరితరఫునను representative Suit దాఖలుచేసి జరుగుపాటుకు కోర్టువారిని అనుమతికోరి I. A. 427/42 గా మన్వుదాఖలు చేసివున్నారు. అట్లు representative Suit గా దాఖలుచేసి జరుగుపాటుకు అనుమతి యిచ్చుటకు యెవరైనయేడైగా ఆక్షేపణ వుండిన 1-8-42 తేది పగలు 11 గంటలకు కోర్టుయెదుట హాజరై తెల్పుకోవలెను. లేనంటిట Exparte గా తీర్మానించబడును.

మరియు పైనెంబరులోని వాదులు, ప్రతివాదులను వారలకుగాను చిన్నగొట్టిగలు గ్రామంలోని మహమ్మదీయు లందరికిగాను పైవ్యాజ్యము ప్రతివాదులను representatives గా Sue చేయుటకు అనుమతికోరి I. A. 435/42 మన్వుదాఖలు చేసినారు. అట్లు ప్రతివాదులను representatives గా Sue చేయుటకు యెవరికైనా యేడైనా ఆక్షేపణయుండిన 1-8-42 తెల్లవారి 11 గంటలకు కోర్టుయెదుట హాజరుఅయి చెప్పుకోవలెను. లేనంటిట Exparte గా తీర్మానింపబడును.

మదనపల్లి 24-7-42 — చింతల రామారెడ్డి, బి. ఎ. బి. యల్., వాదుల వకీలు.

మదనమంజరి మాత్రలు

దాతుక్షీణత, మలబద్ధకము, స్వప్నస్ఖలితము మొదలగు ఇత్యాదివ్యాధులకు ఇచ్చు రక్షణను, వీర్యము అధికపరచును. 40 మాత్రలుగల డబ్బీ రూ. 1. మదనమంజరి ఫార్మసీ, వైజాలజీరు, మదరాసు. ఏజంట్లు బెజవాడ: శ్రీనివాసమెడికల్ స్టోరు, ఫీమదపరం: జి. నారాయణమూర్తి అండ్ సన్సు, అకిపెడు: కారదపుడి వెంకటేశ్వర్లు. మలమంచిలి:—వి. బి. గర్జ అండ్ కో,

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥ త్రయో॥

1942 సం॥ జూలై 26 ఆదివారం

ఆ॥ త్ర ఉ 6-1 చతుర్దశి రా 3-34 పూ పా రా 1-32 వర్జ్యం ప 12-8 మొ 1-37 కు.

శు॥ చతుర్దశి జూలై 27 సోమవారం

పో॥ పూ రా 1-12 ఉ పా రా 2-0 వర్జ్యం ఉ 9-1 మొ 10-31 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 25 తేది శనివారము

పురపాలకసమస్యలు

నిన్న నీ నగరమునందు సమావేశమైన మునిసిపలు అధ్యక్షుల మహాసభయందు సినిలు డిఫెన్సు సమస్యలును, శత్రు ఆక్రమిత దేశములనుండి వచ్చిన రక్షణార్థుల సమస్యలును విశేషముగ చర్చకు వచ్చియుండుటయందు విచిత్రమెద్దియును లేదు. బర్మా, మలయా మొదలగు శత్రు ఆక్రమిత దేశములనుండి తర్లివచ్చిన రక్షణార్థులలో అధికభాగము పట్టణములందే చేరుచున్నారు. వీరిలో ఇంచుమించు అందరును తమ సర్వస్వమును గోల్పోయి, సకల అవస్థల ననుభవించి కట్టుబట్టలతో తిరిగి వచ్చిరి. వీరికి భోజన సౌకర్యముల నేర్పరుచుట గాని, జీవనోపాధులు కల్పించుట గాని పురపాలక సంఘముల బాధ్యత గాదను విషయము నిజమే. కాని, వందలకొలది ప్రజలు అన్యదేశములనుండి శరణాగతులై వచ్చి తమకండ్ల యెదుట అల్లాడుచుండ ఏపురపాలక సంస్థయు ఉపేక్షించి కూరకొనజాలదు. దీనికి దోడు, చెన్నపట్నము విశాఖపట్నము మొదలగు రేవు ప్రదేశములనుండి ఖాళీచేసి వెళ్లిన ప్రజలు గూడ జిల్లాయందలి పట్టణములకే చనుచున్నారు. వీరందరకును తగిన మంచినీటి సౌకర్యముల కల్పించుటకును, పట్టణ పారిశుధ్యమును కాపాడుటకును గూడ పురపాలక సంఘములు బాధ్యత వహింపవలసి వచ్చినది. పినితో పురపాలకసంఘములు అనేక కొత్త సమస్యల నెదుర్కొనవలసివచ్చుచున్నది.

శత్రు ఆక్రమిత దేశముల నుండి వచ్చిన శరణార్థుల భారమును వహించవలసిన బాధ్యత ప్రభుత్వము వారిది. అట్టివారికి తాత్కాలికముగ జీవనభృతుల నేర్పరుచుటకు ప్రభుత్వమువారిదివరకే అంగీకరించియున్నారు. కాని, శరణార్థులకి "భృతి" అందునరికి యెంతయో కాలము పట్టుచున్నది. అధికారులు ఎన్నియో విచారణలు జరిపి గాని ఉత్తరువు లొసగుటలేదు. ఈలోగా రక్షణార్థులనుభవించవలసిన అవస్థలకు అంతులేదు. కొన్నిచోట్ల దేశమునకు తిరిగివచ్చిన వెంటనే, దరఖాస్తు చేసుకొనలేదను కారణముచే—అధికారులు "భృతు"లను నిరాకరించుచున్న నిదర్శనములు గూడ లేకపోలేదు. అట్టి సందర్భములలో శరణార్థుల అవస్థ మరింత దుర్భరమగుచున్నది. ఈ విధమగు విచక్షణకు సరియగు కారణమెద్దియును గనుపింపదు. శరణార్థికి ఇతర జీవనాధారము గలదా లేదా యను విషయమును మాత్రమే అధికారులు గమనింపవలసియున్నది. జీవనాధారములు లేవని నిర్ధారణ యైనయెడల, నిబంధనలప్రకారము సహాయ మొనర్పవలెను. మేయరు చక్కరైచెట్టిగారు నుడివినటుల, సహాయము సకాలమున నందనియెడల దాని విలువ చాల తగ్గిపోవును. కనుక అవసరమగుచో నిబంధనల సవరించియైనను, శరణార్థులకు సహాయము విరాలస్యముగ నందునటుల చేయవలెను.

యుద్ధప్రమాదసమయములలో పౌరరక్షణ యేర్పాటులయందు, ప్రజాప్రతినిధులును, అధికారులును కలసి పనిచేయుట యెంత అవసరమో వేరుగ చెప్పనక్కరలేదు. ప్రజాప్రతినిధుల సహకారమును సంపాదించిననే తప్ప, కేవల మధికారులు, గావించు ఏర్పాటులు ఫలప్రదములు గాజాలవు. ఉభయవర్గములకును ఇట్టి సహకారము నెలకొల్పుటకు తాను గావించిన ప్రయత్నము లన్నియు నిష్ఫలమైనవనియు, అట్టిసహకారము అనవసరమని ప్రభుత్వమువారు భావించుచున్నటు లున్న దనియు మేయరు చక్కరైచెట్టిగారు నుడివిరి. ఇది నిజమగుచో చాల శోచనీయమగు విషయమే. చెన్నరాష్ట్రమునకు అపాయము యాత్కాలికముగ తగ్గినను, పూర్తిగ తొలగిపోయె నని భావింపరాదని ప్రభుత్వమువారే హెచ్చరించుచుండిరి. అట్టి ప్రమాద పరిస్థితులయందు ప్రజలు తగినంత ధైర్యస్థైర్యములతో ప్రవర్తింపవలె ననినచో, స్థానికరక్షణ యేర్పాటులను ప్రజానాయకులపర మొనర్పవలెను. గ్రామముల విషయ మెటులున్నను, పట్టణములయందు మాత్రము పురపాలకసంఘము లీ రక్షణయేర్పాటుల గావింపగల వనుటకు సందియములేదు. ప్రభుత్వమువారిసందర్భమున పురపాలకసంఘముల నధికముగ నుపయోగించుకొనెదరని ఆశింపవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానాన్ని గురించి రాయిటర్ వార్తాహరుడు తెంపులేకుండా బ్రిటిషు, అమెరికన్ పత్రికల అభిప్రాయాలను మనదేశానికి రవాణా చేస్తున్నాడు. ఈ పత్రికలన్నీ దాదాపు శిట్టుకట్టేత్వపు ధోరణిలోకే దిగినవి. భారతజాతీయాశయాలను సరిగా అర్థం చేసుకుందామనే అభిలాషగాని, భారతదేశ యథార్థపరిస్థితిని గ్రహించుదామన్న ప్రయత్నంగాని యీ పత్రికలు ఏ కోశానా కనపరచటంలేదు. తెలిసికొంతా, తెలియక కొంతా వర్కింగు కమిటీ తీర్మానాలను అపార్థాలుతీసి భారతజాతీయోద్యమంమీద దుమ్మెత్తిపోయటంతో ఈ పత్రికలు తమ బాధ్యతను నిర్వర్తించగలమనుకోవటం శోచనీయం కాదా?

* * *

మొత్తంమీద బ్రిటిషు, అమెరికను పత్రికల ధోరణి యావత్తూ ఇదేమోస్తరుగా వున్నప్పటికి అక్కడక్కడ ఒకటిరెండు పత్రికలూ, ఒకరిద్దరు వ్యాఖ్యాతలుమాత్రం కాంగ్రెసు వైఖరిని అర్థంచేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెసు తీర్మానానికి ప్రతికూలాభిప్రాయాలను ప్రకటించటానికి కన్పరచే వుత్సాహంలో కొంతభాగమైనా ఈరెండోవైపు అభిప్రాయాన్ని తెలియచేయటానికి కూడా రాయిటర్ వార్తాహరుడు కనుపరచటం న్యాయం.

* * *

'మాంచెస్టర్ గార్డియన్' పత్రిక వార్తా తీర్మానం విషయమై ఒక సందేహాన్ని లేబుచ్చింది. 'భారతదేశంలో వెంటనే బ్రిటిషు అధికారం తొలిగిపోతే ఆక్సిసు ఆక్రమణను నిరోధించే విషయంలో ఇండియా మిత్రరాజ్యాలకు తోడ్పడుతుంది' అని కాంగ్రెసుతీర్మానంలో సూచన వున్నది గదా 'ఆక్రమణను నిరోధించటం' అంటే అర్థంఏమిటి? ఏవిధంగా నిరోధించటం? అని మాంచెస్టర్ గార్డియన్ ప్రశ్నిస్తున్నది. 'నిరోధం' అన్నప్పుడు సాయుధనిరోధమా? లేక అహింసాత్మకమైన నిరోధమా అని ఈ పత్రికకు కలిగినసందేహం.

గాంధిమహాత్ముడు సంపూర్ణ అహింసావాదికనకనూ, అజాద్, నెహ్రూ ప్రభృతులు ఆత్మరక్షణకు కొన్నిసందర్భాల్లో దౌర్జన్యాన్ని అంగీకరించేవారు కాబట్టిన్నీ మాంచెస్టరు గార్డియన్ పత్రికకు ఇలాంటి సందేహం జనించి వుండవచ్చు. కాని, గాంధిమహాత్ముడు తన అభిమతం ఏమైనప్పటికీ, భారతజాతీయప్రభుత్వం సాయుధంగా దేశాన్ని సంరక్షించదలచిన్నట్టయితే తాను అందుకు అడ్డురానని తన వైఖరిని స్పష్టపరిచేవున్నాడు.

* * *

ఆంధ్రకేసరిగారు, భారతీయులకు స్వపరిపాలనాధికారం ఏర్పడింతర్వాత కూడా మిత్రరాజ్యాల సేనలు ఇండియాలో వుండి అక్షరాజ్యాలను నారించవచ్చు ననికూడా గాంధిమహాత్ముడు పలుమారు విశదం చేశాడు. గాంధిగారు మొన్న నొకఅమెరికను పత్రికా ప్రతినిధి ప్రశ్నకు సమాధానంచెప్పుతూ తిరిగి ఈ విషయమై తమ అభిప్రాయాన్ని అసందిగ్ధంగా తెలియజేశారు. కాబట్టి బ్రిటిషువారు విశాలభావాలు పేతులై భారతపరిపాలనను భారతీయుల హస్తగతం చేసినట్టయితే అక్షరాజ్యాల నెదుర్కొనే విషయంలో వారు భారతదేశంయొక్క సంపూర్ణ సహకారాన్ని శంకింపవలసిన అవసరం లేదు.

* * *

"క్రిప్సు రాయబారాలు విఫలమవటంచేత దేశంలో జనించిన ద్వేషాన్ని పోగొట్టవలెనని మాకోరిక. అధికారవర్గంవారి 'డిటోదారుల' పరిపాలన కొనసాగినట్టయితే మా కోరికా, మా కోరికా కూడా భయపడవలసిందే. ప్రజాసామాన్యంయొక్క భక్తివిశ్వాసాలను చూరగొన్న ప్రతికక్షుడూ అధికార, బాధ్యతలను వహించటానికి సంసిద్ధంగావుంది... అనవసరమైన సంఘర్షణ బయలుదేరేలోపుగా భారతదేశంనుంచి ఒక రాయబారవర్గం ఇంగ్లండుకు వచ్చే ఏర్పాటుచేయండి; ఉభయులకూ మేలు చేకూర్చేటు చూడండి." అని దివాన్ చమన్‌లాల్ గారు కార్మిక పక్షపత్రికయైన 'డెయిలీ హెరాల్డు'కు సందేశం పంపించారు.

* * *

చమన్‌లాల్ గారు డెయిలీ హెరాల్డు పత్రికను స్థాపించటానికి తోడ్పడినవాళ్ళలో వొకరు. భారతదేశంలో ఆదినుంచీ కార్మికోద్యమానికి పాటుబడినవారున్నూ, అందుచేత, 'డెయిలీ హెరాల్డు' పత్రికకు వీరి సలహా వెగటుగా తోచదు. వ్యక్తుల్లోగాని, ప్రభుత్వాల్లోగాని, జాతుల్లోగాని స్వార్థపరత్వాన్నీ, సంకుచితత్వాన్నీ, అన్యాక్రమణనూ అంతరింపజేసి, సర్వులకూ సమానహక్కులను స్థాపించబూనిన బ్రిటిషు కార్మికపక్షంవారికి భారతీయుల సహజస్వాతంత్ర్యాకాంక్షపట్ల ఇంతటి అసహనం ఎందుకు కలగాలి? బ్రిటిషు కార్మికపక్షంయొక్క నిర్మలచిత్తానికి ఇంతకంటె నుంచి నిదర్శనంలేదు. కాంగ్రెసుకు సలహా ఇవ్వటానికిబదులు డెయిలీహెరాల్డు బ్రిటిషు ప్రభుత్వంచేత భారతీయాశయాలను అంగీకరింపజేసి, తన 'మైత్రిని సాగ్గకం చేసుకోటం, తనచరిత్రను అకలంకంగా చేసుకోవటం అవసరం కాదా?

బొంబాయిలో కాంగ్రెసు సంఘ సభలు

ఆహ్వాన సంఘం ఏర్పాటులు

మహాత్ముడు 4 వ తేదీ బొంబాయి చేరును

బొంబాయి, జూలై 24:—

ఆగస్టునెల 4 వ తేదీని బొంబాయిలో భారత కాంగ్రెసు కార్య సంఘ సమావేశములు ప్రారంభమవుతాయి. ఆ తేదీనే గాంధి మహాత్ముడు బొంబాయి వస్తాడు. భారత కాంగ్రెసు సంఘమువారి సమావేశము లకు యేర్పాటులన్నీ పూర్తి కావస్తున్నాయి. ఈసభలనుజరుపుటకు గౌలియామైదానములో ప్రత్యేకముగా పెండాలును కట్టిస్తున్నారు. ఆగస్టునెల2వ తేదినాటికి పెండాలు తయారవుతుంది దీనిలో 10,000 మంది కూర్చొనుటకు స్థలమువుంది. భారత కాంగ్రెసుసంఘములో మొత్తము 400 మంది సభ్యులున్నారు. వీరిలో కనీసము 300 మంది సభలకువస్తారు. సభ్యులు కానివారికి మిక్కిలి హెచ్చుమందికికూడా ఆహ్వానములు పంపబడెను. వీరందరూకూడా వస్తారు. ఈసభలనిమిత్తము వచ్చేవారి కందరికీ బసలు భోజనములు మొదలైన సౌకర్యములన్నిటిని బొంబాయి రాష్ట్రీయకాంగ్రెసు సంఘమువారే ఉచితముగాచేస్తారు. వీరికి వేరువేరు హోటళ్ళలో బసలను భోజనములను యేర్పాటుచేశారు.

ప్రేక్షకుల టికెట్ల అమ్మకమప్పుడే ప్రారంభమయింది

పోషకులకు సీజనుకు రు 500 లు. ఒక రోజుకు ప్రేక్షకులకు ఫస్టుక్లాసుకు రు 25 లు. సెకండుక్లాసు రు 10 లు. థర్డుక్లాసు రు 5 లు.

లాహోరులో అజదుగారి కార్యక్రమం

సింధు కాంగ్రెసు నాయకులు లాహోరు వెళ్ళుట

లాహోరు, జూలై 24:—

లాహోరులో మౌలానా అబులుకలాం అజదుగారితో మాట్లాడుటకు సింధు కాంగ్రెసువారు నేడు వుదయమున కరాచీనుంచి బయలుదేరారని నేడువార్తవచ్చింది.

పంజాబు కాంగ్రెసునాయకులతో సంప్రదింపు

"ఈనెల 26 వ తేదీని అనగా యెల్లుండి మధ్యాహ్నము లాహోరులో పంజాబు కాంగ్రెసు నాయకులసభ జరుగుతుంది. ఈ సభలో మౌలానా అబులు కలాంఅజదుగారు మాట్లాడుతారు. పంజాబు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘము, పంజాబు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీల సభ్యులున్నూ, మండల సంఘముల అధ్యక్షులున్నూ కార్యదర్శులున్నూ ముఖ్యముగా యీ సభలకు రావలెను." అని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము అధ్యక్షుడు మియాను ఇఫ్తికరుద్దీను గారు ప్రకటనచేశారు.

ఆంధ్రయువకులకు సర్ ఫెరోజుఖాన్ హితము

శాసనోల్లంఘనమును ప్రతిఘటించవలెను

ఆంధ్రరాష్ట్ర ఫాసిస్టు ప్రతికూల విద్యార్థిసభకు సందేశము

న్యూఢిల్లీ, జూలై 25:—

గుంటూరులో నేడు సమావేశమైన ఆంధ్రరాష్ట్ర ఫాసిస్టు ప్రతికూల విద్యార్థిసభ కార్యదర్శికి సర్ ఫెరోజుఖాన్ నూన్ గారిక్రిందిసందేశమును బంపిరి:—

"మీరీ ఫాసిస్టు ప్రతికూలవిద్యార్థిసభను జరుపుచున్నందులకు నేనభినందించుచున్నాను. మీరు మీ విశ్వాసములను ధైర్యముతో ప్రకటించెదరనిన్ని, యీ దేశంలో శాసనోల్లంఘనాన్ని ప్రారంభించి దేశాన్ని అల్లకల్లోలంలోకి దింపి ఫాసిస్టు రాజ్యాలకు సహాయంచేసే ప్రయత్నాలు చేసేవారందరిని స్పష్టంగా ఖండిస్తూ తీర్మానాలు చేస్తారనిన్ని నేను నమ్ముచున్నాను. ప్రపంచమంతట స్వాతంత్ర్యాలకు ప్రమాదోపద్రవ మేర్పడ్డది. ఇప్పుడు భారతయువకులే తమధర్మమును నిర్వహించుచు యుద్ధప్రయత్నాలకు భంగము గలుగకేసే ప్రతి ప్రయత్నాన్ని ప్రతిఘటించవలెనని మీ సభ జయప్రదంగా జరుగవలెని కోరుచున్నాను.

సర్ మారిస్ గ్వయరుగారి ఉద్యోగకాలపరిమితి

ఢిల్లీ, జూలై 23:—

ఇప్పుడు ఇండియా ఫెడరలుకోర్టులో ప్రధానన్యాయమూర్తిగా వున్న సర్ మారిస్ గ్వయరుగారికి 1943 ఏప్రిలునెలతో 65 ఏళ్లు నిండుతాయి. అందువల్ల గ్వయరుగారు యీ పదవిని వదలవలసివస్తుంది. అటుపైనికూడా గ్వయరుగారినే యీపదవిలోనే వుంచదలచిన యెడల ఇండియా ప్రభుత్వ చట్టములో సవరణను చేయవలసివస్తుంది. (ప్ర. వి.)

సింధు వరదలు

కరాచీ, జులై 25:—

ఈ ఉదయం సింధు యెరువ భాగమున వరదలు కొంచెము తగ్గినట్లు తెలిసినది. సిక్కార్పూరును ఖాళీచేయుపనులు మరి 12 గంటలవరకు ఆపియుంచినట్లు అధికారిత్వా తెలియుచున్నది. ప్రధానమంత్రి యీసాయంత్రం కరాచీ వచ్చుచున్నారు.

యుద్ధకాలంలో ప్రైవేటు డాక్టర్లకు ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జూలై 24:—

యుద్ధకాలంలో భారతదేశము ప్రత్యేక ఆసుపత్రులందు డాక్టర్లుగా పనిచేయుటకు ప్రైవేటు డాక్టర్లను తాత్కాలికముగా నియమించుటకు ఇండియా ప్రభుత్వము నిశ్చయించియున్నది. అభ్యర్థులు 35 యేండ్లలోగా ఉండి, యల్. సి. పి. యస్.; ఎల్ యస్. యం. యస్; యల్. యం. పి. పరీక్షలుగాని, వాటికిసరియగు ఏపరీక్షనైనాగాని ప్యాసైయుండవలెను. వారికి నెలకు వేతనముక్రింద రూ 150 నుండి 250 వరకు నివ్వబడును.

బూనాలోని శత్రుస్థలముపై దాడి

జపానునావల షుంపు

మిత్రమండలివారు డైవు బాంబ్లనుపయోగించుట

లండను, జూలై 24—

ఆస్ట్రేలియాలోని మిత్రమండలి పైన్యప్రధాన కార్యాలయంవారు శుక్రవారంనాటి ప్రకటనలో ఇట్లు తెలిపిరి:—

న్యూగినీ:—"గోనా, బూనా ప్రాంతమునన్న శత్రుసామగ్రి, మిలిటరీ ఏర్పాటుమీద మిత్రమండలి వారి మధ్యరకం బాంబర్లు అయిదు దాడులు జరిపినవి. తత్ఫలితంగా అనేకమంటలు లేచినవి పెట్రోలుతోనో, గాసలీనుతోనో నిండిన వేలటన్నుల శత్రురవాణానావను నష్టపరిచి దెబ్బతీయగా, నడిమధ్య బాంబు తగిలినది అది తగలబడుచుండెను. గోనాలో భవనములు, పడవలపై మిత్రమండలి డైవుబాంబర్లు దెబ్బతీసినవి. అన్నిబాంబుల గురిపెట్టబడిన ప్రాంతంలోపేసినవి. ఫైటర్లు శత్రుస్థావరములపై మరఫిరంగులు ప్రయోగించి, ఒకశతఘ్నిజట్టును పనికాకుండ చేసినది. మరికొన్ని ఫైటర్లు సాలమువా ఉత్తరమున ఒక చిన్న శత్రునావపై దెబ్బతీసినది."

ఈప్రాంతంలో జపానువారిపైదాడులలో మిత్రమండలివారు డైవుబాంబర్లను ఉపయోగించినప్రస్తావన మ్మొదట ఇదే తొలిసారి.

జపానుకాన్వాయికి రక్షణ

న్యూగినీలోని బూనాలో శత్రుసేనలను దించిన నావలముతాకు బరువు క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు, మైనుస్వీపర్లు మొదలగు యుద్ధనావలు రక్షణగా వచ్చినవి బయలుపడినవి. నైరృతిపసిఫిక్‌లోని మిత్రమండలి ప్రధాన కార్యాలయంవారు తెలిపిరి.

మూడు జపాను రవాణానావలమంపు

సిడ్నీ, జూలై 24:—

బుధవారం జపానుసేనలు బూనాలో దిగినప్పుడు మిత్రమండలి డైవుబాంబర్లు జరిపిన దాడిలో బూనాప్రాంతమున మూడు జపాను రవాణానావలు మునిగిపోయినవని నమ్ముతున్నారు. జపానుసేనలు విస్తారప్రాంతంలో దిగినసూచన ఇంకాలేదుగాని అసలు దిగడమే పోర్టుమోర్సుబీకి ప్రమాదమని అంగీకరింపకతప్పదు. జపానువారిపై నిరంతరం డైవుబాంబర్లు తక్కువ యెత్తునుండి దెబ్బతీయుచున్నవని తెలియుచున్నది.

జపాను కాన్వాయిపై దెబ్బతీసిన సంగతిని ఒక అమెరికను పైలటు వర్ణించెను. మొదటి బాంబులు వరుస డిస్ట్రాయర్లమీద పడినవి. రెండోసారి అన్నిటిలోకి పెద్ద రవాణా నావకు దెబ్బతగిలెను. బాంబు నావగట్టులోనండి పోయినట్లుండెను. నావ వెనుకభాగము మండుచు మునిగిపోయెను. ఇతర బాంబులు పడవలమధ్య పడినవి. అనేకపడవలు ఆకాశంలోకి యెగిరినవి. చిన్నవస్తువులు అన్నివైపు ఎగిరిపడినవి. బహుశా వారు జపాను సైనికులై యుందురు నరకమే ప్రత్యక్షమైనట్లుండెను. నావలు దీనికి 100 గజాల దూరమునకు చేరగా, అక్కడనుండి జపాను సైనికులు, సామ్రాపడవలలో తీరముచేరినవి.

మార్గము కష్టమైనది

పోర్టు మోర్సుబీమీదికి మెట్టమార్గమున నడుచుటకుగాను జపానువారు పాపువా ఉత్తరతీరమున గోనాలో దిగిరి. కాని ఆ మార్గమును వారు ఉపయోగించుకొనుట సులభము. గోనాకు ఉత్తరమున కి మైళ్లదూరమున నున్న బూనానుండి బయలుదేరి కాలిబాట ఒక్కటే మార్గమున్నది ఆ మార్గము 7 వేల అడుగుల యెత్తు కనుమద్వారా వెళ్లుతుంది. కొకోడావరకు మొదటి 60 మైళ్లు కాలినడకే బాగా ఉంటుంది. కాని, దారిలో వెడల్పుగా, పడిగాపారే కుమునినది ఉన్నది. అక్కడ తెరిచే వేగాడేవంతెనను సులభంగా నాశనంచేయవచ్చును. ఆ నది ఆవలనే 800 అడుగుల కొండ యెక్కడానికి వీలులేంత నేరుగా ఉన్నది. ఈ మార్గంలో సగానికిపై చూరమున బండ్లు నడవవీలు లేదు. కొకోడానుండి మోర్సుబీకి మరి 60 మైళ్ల మార్గము కాలినడకకు అతికష్టమైనది. బండ్లు నడవడం అసాధ్యం. పర్వతములు, దట్టమైన అడవి, పర్వతాలలో యలుగల ఓవెన్‌స్టాన్లీ పర్వతశ్రేణిలోనుండి ఆమార్గం నడుస్తుంది.

న్యూగినీలో జపానువారిపై గొప్పగా దెబ్బతీయుచున్న డైవుబాంబరు వల్లాసీ-99 24 రకముదని పైరృతి పసిఫిక్‌లోని మిత్రమండలి ప్రధాన కార్యాలయంవారు తెలిపిరి

కోనిగ్స్‌బర్గ్‌పై మరల రష్యను విమానదాడి

లండను, జూలై 25:

తూర్పు ప్రష్యాలోని కోనిగ్స్‌బర్గ్‌ను మరల గురువారం రాత్రి బాంబుచేసినట్లు రష్యను రేడియో తెలిపినది.

కుస్తీ

కరాచీ పయిల్వాన్ పైపుల్లాకును మైసూరు శ్రీ. ఆర్. శాండోకును 28-7-42 నేడిన, కుస్తీ కదిలో జరుగును - (ఆనంతపురం జిల్లా).

ప్రకటన

బర్మా కార్పొరేషన్ లిమిటెడ్

లోని ఉద్యోగులు, తమకు రావలసిన డబ్బు తీసికొనక పోయినను లేదా తమ లెక్కల పరిష్కారమునకు గాను యింతవరకు వ్రాసికొనక పోయినను, తమ పూర్తి పేర్లు, వర్కింగు నెంబరు, డిపార్టుమెంటు, ప్రస్తుతపు పూర్తి తపాలా అడ్రస్సు, డబ్బును యేవిధముగా పంపవలసినది మొదలగు వివరములతో, బర్మా కార్పొరేషన్ లిమిటెడ్, పోస్టుబాక్సు 217, బొంబాయికి వ్రాసుకొనవలెను. రిజిస్ట్రేషను కార్డులు గాని లేదా తదితరముగా గుర్తుపట్టుటకు వీలగునట్టి ఆధారములను గాని పంపుకొనవలెను. ఇకముందు 2, ఫ్లైట్లీప్లేస్, కలకత్తాకు ఉత్తరప్రత్యుత్తరాలు వ్రాయకూడదు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ

ఫిక్సెడ్ డిపాజిట్లు

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఫిక్సెడ్ డిపాజిట్లపై యీ దిగువ తెల్పిన రేట్లప్రకారమే వడ్డీ యివ్వబడును:—

	సాలుకు
ఒక సంవత్సరమునకు	2¼%
రెండు సంవత్సరములకు	2½%

ఒక సంవత్సరమునకు లోపు డిపాజిట్లకు వడ్డీరేట్లు వ్రాసి తెలిసికొనవచ్చును.

జండు బాలామృతము

బలహీనమైన పిల్లలకు

పుష్టియును, బలమును ఆరోగ్యమును ఇచ్చును.

ధర బుడ్డి 1-కి రు. 0—11—0.

క్యాటలాగు కావలసినవారు ఈ క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసు రాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండ్ కంపెనీ,

92 పెరుమాళ్ మొదలివీధి, మదరాసు.

జండుకంపెనీ ఔషధములన్నియు అన్ని చోట్లను జండుఏజంట్లవద్దనే దొరకును.

అతిమూత్రము

అతిమూత్రమునకు శ్రేష్ఠమయిన నివారిణి. కోపాల్‌ట్రా పారిస్ (ఫ్రాన్సు) లో సేవనల్ లేబొరేటరీవారిచే రిజిస్టరుచేయబడి కంట్రోలు చేయబడుచున్న ఔషధము. వివరములుగల పుస్తకము ఉచితము. స్టాకిస్టులు: అప్పా అండ్ కో, మద్రాసు.

COPALTRA & CO., LTD.
34, New Bhatwadi St.,
Bombay. 4.



కోపాల్‌ట్రా

కేరళ రోజ్ సోప్

అందమును చేకూర్చును

వార్ధా తీర్మాన పరమార్థము

స్వాతంత్ర్యము లేకపోతే శౌర్యము పుట్టదు

యుద్ధానంతరవాగ్దానాలు యుద్ధవిజయమునకు తోడ్పడవు

డా॥ పట్టాభిగారు విశదీకరించిన తీర్మానతాత్పర్యము

మచిలీపట్నం, జూలై 22:—

వార్ధాలో కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానమును గూర్చి కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యులైన డా॥ పట్టాభి సీతారామయ్యగారు యునైటెడ్ ప్రెసు ప్రతినిధిద్వారా ఈ క్రిందిరీతిగా తమ అభిప్రాయమును ప్రకటించిరి:—

ఈ జూలై మాసం రెండవవారములో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ వార్ధాలో సమావేశమై ఒక తీర్మానము చేసెను. ఈ తీర్మానము భారతీయులకు ఆశ్చర్యకరముగ కన్పించకపోయినప్పటికీ, గత 8 సంవత్సరములనుండియు కాంగ్రెసుమహాసభ అవలంబించుచుండిన వ్యవహారసూత్రములకు స్వవ్యవహారధోరణికి కొంత వ్యతిరిక్తముగానున్నట్లు కన్పించగలదు. ప్రజాస్వామ్య రాజ్యముల యెడల కాంగ్రెసుమహాసభ అభిమానము వహించియున్నది. అందువల్ల యీ సంగ్రామంలో నిమగ్నులైయున్న మిత్రరాజ్యాల యెడల కాంగ్రెసు అభిమానముకలదై నాజీతత్వమును ఫాసిస్టుతత్వమును కాంగ్రెసు ద్వేషించుచుసేయున్నది. ఆకారణంచేత ఈ యుద్ధంలో బ్రిటిష్‌వారికి ప్రతిబంధకములను కల్పించకుండా ప్రవర్తించవలెననే సంకల్పంతోనే కాంగ్రెసు మహాసభ వ్యవహరించుచున్నది. కాని, మొన్న నీమధ్య వార్ధాలో చేయబడిన వర్కింగుకమిటీ తీర్మానము మాత్రము అన్యథా అన్వయించుటకు అవకాశ మొసంగుచున్నది. ఎందువల్లనగా యీ యుద్ధసమయంలో ఇప్పుడు బ్రిటిషువారి నీకాంగ్రెసువారు దౌర్జన్యరహితముగా ప్రతిఘటింప బూనుకొనుటవల్ల, యీ దేశమునకు జపానువారి ఆహ్వానించిన ట్లగును. కాంగ్రెసువారు అవలంబించిన అప్రతిబంధక విధానమును తలక్రిందు చేసినట్లగును. స్థూలంగా ఆలోచిస్తే అటువంటిఅర్థం సులభంగా సాధించవచ్చును. కనుక కాంగ్రెసు వారిదివరలో చేసిన ప్రతిజ్ఞలతో సమన్వయించుటకు వర్కింగుకమిటీ తీర్మానపదజాలమును పరిశీలించవలసి యున్నది.

అప్రతిబంధక విధానము

యుద్ధారంభమైన దాదిగా ఒక సంవత్సరముపైన రెండు మాసములవరకు అనగా 1940 సంవత్సరం నవంబరు మాసంవరకు కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును ఉపక్రమించకుండా నిలిపియుంచిరనుమాట నిజమే. అందుకు కారణ మేమనగా ప్రజాస్వామ్య రాజ్యకూటము నెడల అభిమానమున్నూ, నాజీతత్వము నెడలనూ, ఫాసిస్టుతత్వము నెడలనూ ద్వేషమున్నూ కాంగ్రెసు మహాసభకు ఏర్పడియుండుటయే కారణమై యున్నది. నాకాన్స్టిటూషనల్ త్రీయు కావలెననే సూత్రము ననుసరించి వ్యక్తిసత్యాగ్రహము ప్రారంభింపబడినప్పుడు, పైజెప్పిన అప్రతిబంధకవిధానమును కాంగ్రెసు మహాసభ కొంతవరకు సడలించి వర్జించెనని వాదింపబడెను.

సత్యాగ్రహం

1940 సం॥ అక్టోబరుమాసంలో సత్యాగ్రహము ప్రారంభింపబడినప్పుడు, ఆ ఉద్యమము చాలా క్రమశిక్షణగా కట్టుదిట్టంగా నడిపించబడెను. కాని, పైజెప్పిన అప్రతిబంధకవిధానమును కాంగ్రెసు భగ్నముచేయుచున్నదని కొందరు వాదించిరి. మరికొందరు యీ ఉద్యమము వామమార్గముగా కళ్లనీళ్లు తుడిచినట్లుగా ఉన్నదని నిరసించియుండిరి. నిజమాలోచించినయెడల, పైరెండు వాదములకు మధ్యేమార్గంగా ఉన్నియమ పరమార్థం కన్పించగలదు. ఎందువల్లనగా, ఇతరులకు ఇబ్బంది కలుగజేయకూడదనే సిద్ధాంతము ఆత్మవ్యక్తిత్వ వినాశనమునకు దారితీయకూడదు. కాబట్టి యీ పరమార్థమును శ్రద్ధగా గమనించినయెడల, ఈ జూలైమాసం మధ్యలో చేయబడిన వార్ధా తీర్మానము సరిగా బోధపడగలదు. కాంగ్రెసు మహాసభ ఇంతకాలమునుండి రుజువిపక్షపట్టి ఎదురుచూచిందనీ, సమాధానము చెప్పవలసినదని అడిగింది. ఒక్కొక్కప్రశ్నను అధిక్షేపించింది. ఇప్పుడు ఖండితంగా ఎదిరించుచున్నది. ఈ విధంగా క్రమేణ కాంగ్రెసు మహాసభ సోపాన పరంపరలుగా ఏ వ్యవహారదశలలోనుంచి ముందుకు నడుస్తున్నదో, పరిశీలించినట్లయితే మీకు నిక్కచ్చిగా అంతర్గతమైన సమాన సంకల్పసూత్ర మొకటి కన్పించగలదు. కాబట్టి యీ కార్యసరణిని పరిశీలించి, యిప్పుడు ఏర్పడిన యీ పరిణామము అనివార్యమైన విశ్యక్తమవునా కాదా యను విషయమును గ్రహించెదము గాక!

బ్రిటనుకు సహాయం

యుద్ధారంభమునుండియు కాంగ్రెసువారు బ్రిటిషువారికి సహాయము చేసెదమనియే చెప్పుచున్నారు. కాని, బ్రిటిషువారికి బానిసలుగా సహాయము చేయదలంచుటలేదు. భారతీయులు స్వతంత్రులై బ్రిటిషువారితో సమాన భాగస్వాములుగా ఉండి యుద్ధములో పాల్గొనవలెనని కోరుచున్నారు. రెండు ప్రధాన విషయములను ముఖ్యముగా జ్ఞప్తియందుంచుకోవలెను. ఒకటి: భారతీయుల సమ్మతిలేకుండా భారతదేశము యీ యుద్ధములోనికి దిగిపోరాడుటకు కాంగ్రెసు మహాసభ అంగీకరించదు. రెండవది: భారతదేశమును స్వతంత్రరాజ్యముగా పరిగణించిన యెడలనే, ఈ ప్రాచీన భారతభూమియొక్క భావి భాగ్యోదయమును నిర్ణయించుకొనుటకు భారతీయులకు హక్కు స్వాతంత్ర్యమొసంగబడిన యెడలనే మాత్రమే, యీ యుద్ధములో భారతీయులు చేరదలచుకుంటే తమ బుద్ధిపూర్వకముగా తమంత తాము చేరగలరు.

క్రిప్సు - కాంగ్రెసు

పూనాలో చేయబడినతీర్మానము యీసడికల్పుచునే సూచించియున్నది. క్రిప్సుగారి రాక నిరాశనే కలుగజేసినది. ఆ విషయము జగద్విదితము. కాని, బ్రిటిష్‌వారు భారతదేశానికి యీ వ్యవదలంచిన దేమనూవత్తూ క్రిప్సుగారు విశదీకరించినప్పుడు నన్నారనియు, అంతకంటే అధికంగా బ్రిటిషువారివ్వదలంచిన దేమియులేననియు, ఇంగ్లాండులోని కన్సర్వేటివుపక్షమువారింకా వాదించుటనుబట్టి చూడగా, వెనుకటి అనుభవములనుబట్టి నూతన విశేషజ్ఞానమును పొందజాలనట్టి గడ్డకట్టిన స్థితులని విదితమగుచున్నది. క్రిప్సుగారి రాయబారమువల్ల భారతదేశమునకు ఎక్కువ ప్రయోజనలాభం కలుగలేదు గాని బ్రిటిషువారికే ఎక్కువ ప్రయోజనం కలిగింది. ఎందువల్ల నగా క్రిప్సుగారు బ్రిటిషువారి కనుకూలంగా కాంగ్రెసువారిని యీ క్రింది నాలుగు విషయములలో ఒప్పించియుండిరి.

(1) భారతదేశము సామ్రాజ్యమును ఇష్టమైనప్పుడు విడిపోవుటకు హక్కుకలిగిన అధినివేశ రాజ్యంగా ఉండవచ్చునని తాత్కాలికపు ఒడంబడికగా కాంగ్రెసువారు మానాంగీకారమును తెలియజేసిరి.

(2) ఇప్పుడు వెంటనే దేశములో గల స్వదేశ సంస్థానముల ప్రసక్తిలేకుండా భారతరాజ్యాంగ నిర్మాణసమస్యను పరిష్కరించుటకు కూడా కాంగ్రెసువారు ముస్తాబుగా సమ్మతిని కనుబరచిరి.

(3) పాకిస్థాను విషయంలో ఉభయపక్షములవారును ఇదమిత్థమనే అంత్యనిర్ధారణ యేమియును చేయకుండానే ఎవరికితోచిన అభిప్రాయప్రకటన వారు చేయవచ్చునని అంగీకరింపబడెను.

(4) ఈ యుద్ధము జరిగినంత కాలము, భారతదేశ సైనికవ్యవహారాధికారము లన్ని భారతీయులును బ్రిటిషుఅధికారులును పంచుకొని వహించవచ్చునని కూడా తాత్కాలికంగా అంగీకరింపబడెను.

పైజెప్పిన మరకలన్నియు కాలధర్మం పట్టినట్లే రగ్గుఅయినవనియు, భారతీయులు మాత్రము ఆ ఒప్పందలకిక భాగ్యులుకారనియు చెప్పవలసియున్నది. కాని, బ్రిటిషువారు తిరిగి సంప్రతింపులు రాయబారములు సాగించెదరనట అసంభవంకాదు. ఈపరార్థయము సాగించే సంప్రతింపు సంభాషణలు పడికట్టి సాంగాంశ నిర్ణయములతోనే ప్రారంభింపగలరు. కథను ఇది పరకు ఎక్కడ ముగించారో అక్కడనే తిరిగి ప్రారంభించగలరు. అటువంటిది భారతదేశానికి చాలా నష్టదాయకము. క్రిప్సుగారు వచ్చిపోయిన మిమ్మట అనేక విషయములు జరిగినవి. అందువల్ల ఇప్పుడు భారతీయులు కర్తవ్యం ఏమిటో నిస్సంశయంగా నిర్ధారణయైనది.

శత్రు విమానదాడుల అనంతరం

గత ఏప్రెలు మాసంలో కాకినాడమీదను, విశాఖపట్నం మీదను బాంబులు వేయబడియుండుటవల్ల ఇండియామీదకు జపానువారు త్వరలోనే దండెత్తిరాగలరని నిదితమైనది. ఇట్టి సందర్భంలో ప్రజలకు రెండే మార్గములు కన్పించుచున్నవి. దండెత్తివచ్చెడి శత్రువును స్థిరచిత్తంతో ధైర్యస్థయిర్యములతో మనోనిబ్బరంతో ఎదిరించాలి. లేదా, ఎదురు మాట్లాడకుండా శత్రువుకు దోసిలొగ్గి లొంగిపోవాలి. ఈ విషయమును నిర్ధారణ చేసికోవలెనంటే హృదయసంకల్పం ఒకటి కలుగవలెను. అటువంటి సంకల్పసిద్ధి కలుగవలెనంటే భారతీయులకు తాము అస్వతంత్ర అసహాయస్థితిలో ఉన్నామనే భావము తొలగిపోవలెను. గత 150 సంవత్సరములనుండి యువారిలో అటువంటి అస్వతంత్రభావము వేగుపారి పెంపొందియున్నది. చిరకాలమునుండియు పరరాజ్యపీడితమైన యీ భారతజాతి చిరకాలానుగతమైన యీ దాస్యమునకు మనస్సును సమాధానపరచుకొనియున్నది. కాని నేడు మరొక పరరాజ్యము యీ దేశముపైదండెత్తుటకు సిద్ధముగానున్నది. ఈ సందర్భములో భారతీయులు భారతదేశమును రక్షించుటకై కొత్తపరరాజును ఎదిరించవలసినదిగా పాతపరరాజు కోరుచున్నాడు. దీనినిబట్టి తేలుచున్న సారాంశ మేమనగా, ప్రాత పరరాజ దాస్యమును భారతీయులు అధిక్షేపించకుండా అనుభవించుదుంటవలెననియు, భారతీయులు తమ శక్తి కొలది క్రొత్తగా సంభవింపగల దాసత్వమును మాత్రము ప్రతిఘటించవలెననియు,



నిరూపించవలసి వచ్చుచున్నది. కాని యీ సహజమానవ మనస్తత్వానికి విరుద్ధమైన విషయము. అసంభవమైన విషయము. ప్రాతి నిరంకుశత్వమునకు లొంగిలోబడి యుండుటవల్ల క్రొత్త నిరంకుశత్వానికికూడా లొంగిలోబడియుండే మనస్తత్వం ఏర్పడుతుంది. భారతీయులు తమ ప్రారబ్ధకర్మ తాము అనుభవించక తప్పదనే వేదాంతమార్గములో ఉన్నటువంటివారు కనుక, తమకు వెనుకటి పరరాజులక్రింద స్వాతంత్ర్యం ఏవిధంగా లేదో, ఇకముందు కూడా అదేవిధంగా తమకష్టాలుదురదృష్టా తాము అనుభవించక తప్పదని మనస్సునకు సమాధాన పరచుకొనుచుందురు కాబట్టి బ్రిటిషు దాస్యమును ఎదిరించలేకపోవుటయే జపాను దండయాత్రను ఆహ్వానించడమును

ఇది ఏకపక్ష ధర్మంకాదు

ఇతరులకు ప్రతిబంధకము లను కల్పించకుండా ఉండుటనుంచిదేకాని, ఇటువంటి అప్రతిబంధక వైఖరికి ఉభయపక్షములవారూ కలిసి రావలెనా, ఇది ఏకపక్ష ధర్మముకాదు. బ్రిటిషువారికి చిక్కులను కల్పించకూడదని మనము చాలా ప్రయత్నించాము కాని, బ్రిటిషువారే మనలను చాలా తికమకలు పెట్టుచున్నారు. శత్రువులు దండెత్తి వచ్చెదమని చేసెడి బెదరింపులుగల్లు మరింత కంగారు పెంచినది. ఇటువంటి సందిగ్ధావస్థలో ఏమిచేయవలెనో బ్రిటిషువారికి తోచకుండేదేదీ లేదు. క్షీణచిత్తంతో సాహసించి కార్యనిర్ణయం చేయలేకుండా ఉన్నారు.

వర్కింగు కమిటీ తీర్మానమును గురించి తొల్దొల్తగా కలిగే భావములను లక్ష్యం చేయక శ్రద్ధగా నిదానంగా పరిశీలించేవారికి ఒక విషయం బోధపడగలదు. ఈ వర్కింగు కమిటీ తీర్మానము మూలంగా వెంటనే దేశమును పోరాటమునకు సిద్ధము కావలనని కోరుటలేదు. కాంగ్రెసు కమిటీ రు తమ ఆత్మగౌరవానికి లోపం లేకుండా బ్రిటిషువారికి విన్నవించి తమ సలహాను ఆమోదించవలసినదిగా కోరిరి. బ్రిటిషువారు తియంతనాము, యీ దేశములో నివసించు రాజ్యాధికార భారమును తొలగించవలసినదిగా కాంగ్రెసువారు కోరిరి. మలయాలోనుండియు, సింగపూరునుండియు, బర్మానుండియు బ్రిటిషువారు తమ అధికారమును విరమించుకొని తొలగిపోవుట, ఆ దేశములయెడల వారికిగల సద్భావము చేతకాదు. ఆ దేశాలలోనుండి వారు కత్తులతో తుపాకులతో తరిమివేయబడిరి. ఒకవైపున జపానువారిదాడి, రెండవవైపున బ్రిటిషుఅధికారము ఈ రెంటికిమధ్య ఆ మూడు దేశాలవారు తనుల్కాగనియుండిరి. అప్పుడు అచటి ప్రజలు రెంటుపోవుటకును దారి కన్పించక రెంటికిం జెడిన రేవనివలెనుండిరి. ఉభయుల యెడలను వారికి విముఖత్వం కలిగింది. కాని భారతదేశంలో అటువంటిపరిస్థితి యేర్పడకుండా చూడవలెనని భారతీయులు ఆతురత పెందుచున్నారు. అటువంటి దుస్థితి యీ దేశంలోకూడా సంభవించకుండా రక్షించవలసినదని ఇంగ్లీషువారిని భారతీయులు కోరుచున్నారు. ఏమైనప్పటికీ, ఈయుద్ధము ఎందుకు చేయబడుచున్నదో అట్టి ప్రజాస్వాతంత్ర్య రక్షణార్థయములకు విరుద్ధమైన దేదియు భారతీయులు కోరడంలేదు. బ్రిటిషువారు యీ దేశములోని తమ అధికారమును తొలగించుట అట్టి సంగ్రామాశయముల ననుసరించిన విషయమే గాని మరొకటికాదు.

యుద్ధం ముగియగానే ఇండియాకు స్వాతంత్ర్యం ఇస్తామని బ్రిటిషువారు అనుచున్నారు. కాని, బ్రిటిషువారు యీ క్రింది ప్రశ్నలకు సమాధానము చెప్పవలసియున్నారు. యుద్ధములో విజయము పొందుటకై భారతీయుల యొక్క మనస్ఫూర్తియైన సహాయమును భారతదేశమున స్వతంత్ర రాజ్యంగ చేయుటవల్ల లభించునా లభించదా? భారతదేశాన్ని బానిస రాజ్యంగానే ఉంచుటవల్ల వారికి యుద్ధంలో ఎక్కువ సహాయం భారతీయులు చేస్తారా. బానిసదేశంగా తమక్రింద భారతదేశం లేకపోతే బ్రిటిషువారు తాము దుర్బలులమైపోయెదమని తలంచుచున్నారా? వివేకవంతునకు ఒకటే జవాబు కన్పించగలదు. నేడు చేయగల్గిన పనిని రేపటికి వాయిదావేయకూడదు. వాయిదావేయుటవల్లనే, అనుమానము విముఖత్వము, విద్వేషము యొక్కవగును.

జపానువారి ఎడలను బ్రిటిషువారి ఎడలను పీడిద్దరిమధ్యను భారతదేశ జనసామాన్యమునకు ఎటువంటి అభిప్రాయ ధోరణి కలదో కాంగ్రెసు తీర్మానము స్పష్టీకరించుచున్నది. ప్రజలలోగల భావదౌర్బల్యమును తొలగించుటకొరకై కాంగ్రెసు మహాసభ కృషిచేయదలంచినది. ద్వేషమువల్లను విసుగువల్లను, అసహాయమువల్లను ప్రజలలో జపానువారి యెడల ఏర్పడిన అవ్యక్తమైన అవివేకమైన అభిప్రాయధోరణిని నిర్మూలించవలెనంటే అంతకంటే యెక్కువగా ప్రజాహృదయమును ఆకర్షించగల మరొక మహాత్తర సంకల్పమును వారిలో ప్రేరేపించవలసియున్నది. అట్టి మహాత్తర సంకల్పము ఆత్మస్వాతంత్ర్య రక్షణమే

"గాలిలో ఎగిరే పక్షులవలెను, నీటిలో తిరిగే చేపలవలెను మీరుకూడా స్వతంత్ర జీవులే" అని భారతీయులకు ఒక్కపర్యాయము ఋజువుచేసి చెప్పినయెడల అప్పుడు తమస్వాతంత్ర్యమును తాము రక్షించుకొనుటకు భారతీయులు ఎటువంటి త్యాగమైనా చేస్తారు. 1942 సం॥ జూలైమాసంలో వర్కింగుకమిటీ చేసిన తీర్మానముయొక్క అంతరార్థమిదికాదా. ఆ తీర్మానంలో చెప్పబడిన సత్యాగ్రహము అమలుపరచబడునా లేదా అనేవిషయము బ్రిటిష్‌వారి చేతులలోనా సంకలితమైన విశేషపరిజ్ఞానమునుబట్టి ఉండకూడదు. ఇంగ్లండుదేశ చరిత్రలోను భారతదేశ చరిత్రలోను కూడా ఇదే చాలా జటిలమైన ఘట్టము. ఈ సంవర్ధములో విషమావస్థ ఏర్పడకుండా చేయవలసిన కార్యభారము బ్రిటిష్‌వారిపైయున్నది. ఇతర మిత్రరాజ్యాలవారికి భారతీయులు స్వయముగా యీ విషయమై విన్నవింపజాలరు కాని ఆ మిత్రరాజ్యాలవిజయము నిశ్చయముగా చేకూరుటకై భారతదేశములోని కోట్లకొలది ప్రజలసహాయమును భారతదేశంలోని అపార వస్తుసంపదయును తోడ్పడుటకై మిత్రరాజ్యాలవారు యీవిషయములో ప్రసక్తి వహించవచ్చును,

అగ్ని, దొంగలబారినుంచి కాపాడుటకు, నిర్మాణములో అజాక్సు సేఫ్‌లు, బలిష్టమైనవి. అవి మీ వస్తువులు రక్షించుటకు విశ్వసనీయమైన పెంపుడు కుక్కలవంటివి.

AJAX PRODUCTS LIMITED,
106 ARMENIAN STREET MADRAS

నెం. 5, వెరైటీ హాల్ రోడ్డు,
కోయంబత్తూరు
లో కొత్తగా స్థాపింపబడిన బ్రాంచిలో స్టాకు సిద్ధముగానున్నది.

విశాలాంధ్ర మహాసభ

రామచంద్రరెడ్డిగారికి బరంపురంలో సన్మానం

బరంపురం, జూలై 25:—

బి. రామచంద్రారెడ్డిగారు గంజాంకోరాపుట్టి ఆంధ్రమహాసభాధ్యక్షులును, ప్రారంభకులసు ఘ, యూ॥ రు జ మీందారు అప్పారావు బహదూరు గారును నిన్నరాత్రి వచ్చినపుడు ఘనమగు స్వాగతమొసంగబడెను. ప్రతినిధులు వచ్చుచున్నారు.

సభ రేపు 5 గంటలకు ప్రారంభము కానున్నది. (స్వ. వి.)

రేడియో వుపన్యాసం

మదరాసు రేడియోలో రేపు 26వ తేదీన యుద్ధవిమర్శ బి. బి. సి బదులు బర్మాలో ఇండియను విమానదళంపూర్వి కలకత్తాలో పైలెటు లెఫ్. ఎఫ్. చౌదరిగారు రొసంగు ఉపన్యాసం వినిపించబడును.

Making West End Watches for You



వెస్టెండు గడియారములలో, మిగతా భాగములకువలెనే దాలెమ్మనర్థము గూడ, కొద్ది హెచ్చుతగ్గులుకూడ లేకుండ దాని యొక్క ముఖ్యమైన పని నిర్వహించును. అందువలనే "వెస్టెండు వాచ్" కొనుటవలన లాభించును. పొదుపుగల వ్యాపారాలు కోరువారికి ఉచితము.

వెస్టెండ్‌వాచ్ కంపెనీ
-బొంబాయి - కలకత్తా.

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

దీనిని పారద్రోల యీ విధంగాయుండుము
సిరోలిన్ 'రోచ్'
దగ్గులను పడిసెమును నిర్మూలించును.

హబిబ్ బ్యాంకు లిమిటెడ్.
జవేరి బజారు, బొంబాయి.
భద్రతకు యెల్లపుడు ప్రభుత్వమువారిచే సర్టిఫై చేయబడిన బంగారమును కొనుడు.
హబిబ్ బ్యాంక్ వారి కడ్డీలు బొంబాయిలోని ప్రభుత్వపు టంకాల వారిచే సర్టిఫై చేయబడినవి.
5, 15 తులముల శుద్ధమైన బంగారు కడ్డీలు, బొంబాయి మార్కెట్టులో మంచిబంగారు ధరలకన్న 4, 6 ఆణాలు ఎక్కువ ధరకు కొరకును.
హబిబ్ బ్యాంకుయొక్క గినీ బంగారు కడ్డీలు, ఆభరణములకు ప్రశస్తమైనవి.
HABIB BANK LTD. WEIGHT 10 TOLAS FINE 9950
MANILAL CHIMANLAL AND CO.,
188, Saraf Bazar, Bombay.

కలరు కుంకము
సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీ మొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.
లక్ష్మమ్మ:—హౌనమ్మా! ఏమంటారా! మెన్న మా యిటాయన వస్తూ వస్తూ కొన్నారుగదమ్మా! అదేమిటి. గురుస్వామిశెట్టిగారి కొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత ఆకళ!
సరస్వతి:—అలాగా కుంకుమ ఎక్కడ దొరకును?
లక్ష్మమ్మ:—టి. గురుస్వామి శెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

Phone: 22320. Established: 1932. Telegrams: "NANDTALI"

WE OFFER

Our services to the businessmen of South Indian markets to place their ready and forward business in Cotton, Bullion and Seeds with us. We have the advantage of being members of the following associations and due to our straight forward dealings and integrity during the last ten years we have earned complete confidence of our constituents. Write for terms of business and market opinion.

Also wanted experienced and influential agents throughout South India.

R. BANKEYLAL & COMPANY,
Commission Agents, 37, Marwari Bazar, BOMBAY.

We are members of:
The East India Cotton Association Limited.
The Bombay Bullion Exchange Limited.
The Marwari Chamber of Commerce Limited.
The Bombay Grain & Seeds Association Limited
The Pepper & Ginger Merchants Association Limited.

Head office: Delhi. Govt. Regd

SREE LAKSHMI PUZZLES DEPARTMENT
No. 10 A, Inchipet, BEZWADA.

శ్రీ లక్ష్మి పజిల్స్ డిపార్టుమెంటు, నెం. 10 A.

రు. 50,000 గెలుపొందుడు.

అతితేలిక. గ్యారంటీగా యివ్వబడును.
గవర్నమెంటు, గెజిట్ ఆఫీసర్ల అధికారములో నడపబడుచున్నది.

ముగింపు తేది: 30-7-42 ఫలితములు: 5-8-42

45

మొదటి బహుమానము	రూ.	25,000
రెండవ బహుమానము	రూ.	15,000
మూడవ బహుమానము	రూ.	6,000
ఎక్కువ కూపన్లు: అనగా 250 కు పైగా పంపినవారికి	రూ.	3,000
మెరిటు బహుమానములు	రూ.	1,000

ప్రతి వందకూపన్లు పంపినవారికి రు. 15 విలువగల బంగారపు ఉంగరము అదనముగా ఇచ్చెదము.

ప్రవేశ రుసుము:—చతురము 1-కి రు. 0-4-0 చొ॥ రూపాయికి 5 చొ॥ ఎన్ని అయినా పంపవచ్చును.

పై చతురములో 8 మొదలు 35 వరకుగల సంఖ్యలనువాడి, అడ్డముగా గాని నిలువుగా గాని కూడినచో మొత్తము 45 రావలెను.

నెం. 9-A సీలుఅన్నరు.

17	12	13
21	22	9
14	8	20

బహుమతుల మందు మార్పు లేవియునులేవు.
సొమ్ము కూపన్లు, యీచిలాసమునకు పంపవలెను.
మేనేజరు, శ్రీలక్ష్మి పజిల్స్ డిపార్టుమెంటు నెం. 10 A
యించిపేట, బెజవాడ.

కావలెను:—పై కంపెనీలో పనిచేయుటకు మంచి ఏజంట్లు కావలెను. పూర్తి వివరములకు 12-7-42 గల ఆంధ్రపత్రిక చూడుడు.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ నిత్రయిలు అద్భుత పరిశోధనయైనను మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండునందు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకను వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీ గాజులు, ఒకజత చెవి వాసలు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు ధరకే కొనుగోలును పేర్వాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY,
(A.Pt.M.) P. B. No. 232, LAHORE. 1 (2-94)

5000 కేసులు నయము చేయబడినవి

TONSINOL CURES టాన్‌సినాల్
(రిజిష్టర్డు)



ఆపరేషన్ లేకుండా గొంతుకలో పెరుగు మాంసకండలను (టాన్‌సిల్స్) శాశ్వతముగా మాన్పును. సమస్తమైన గొంతువ్యాధులకు దివ్యామృతము.

సర్. వేపా రామేశం పంతులుగారు, రిటైర్డు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులును, ప్రస్తుతం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా డైరెక్టరుగా రిట్లువాసియున్నారు:- "నా కొమార్తెలలో ఒక ఆమెకు గొంతుకలో కండలు పెరిగితే డి. అప్పారావు, యల్. ఐ. యమ్ గారు చికిత్సచేశారు. ఈ గొంతుకలో కండలు పెరిగినదానికి ఆయన లోపల పుచ్చుకొనేందు కొక యామృతాన్ని యిచ్చి, గొంతుకలో పూయుటకు ఒక పౌల్యూషను యిచ్చారు. నాయొక్క కొమార్తె కేసులో పై వ్యాధిని పూర్తిగా నివారణ చేశారు... డా॥ అప్పారావుగారి "టాన్‌సినాల్" యామృతము ముఖ్యంగా [illegible]" (సం) వి. రామేశం.

అన్ని మందుల షాపులలో దొరకును.

టాన్‌సినాల్ లేబరేటరీ,
53, గోవిందప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

రష్యా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

టము తీవ్రముగా జరుగుచున్నది. మన విమానములు మనసేనకు బాగుగా మద్దతు చేయుచున్నవి. జర్మను సేనలమీదను, రాకపోక మార్గములమీదను అవి బాంబులు వేయుచున్నవి.

జిమిలియాంస్కయా ప్రాంతములో శత్రువులు గావించిన రెండుదాడులను మనవారు మరలించిరి. బాహాబాహీ యుద్ధములో 400 మంది శత్రువులు మరణించిరి.

లెనిన్‌గ్రాడ్ నగరమునందలి ఒక ప్రాంతములో రెండురోజుల పోరాటములో 800 మంది జర్మనులకు పైగా మరణించిరి లేదా గాయపడిరి.

సోవియటు సైనికుల పురోగమనము

మాస్కో, జూలై 24:—

అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారులీ క్రింది విధముగా ప్రకటించిరి:—

తమ చేతులనుండి జారిపోయిన ప్రదేశములను తిరిగి పట్టుకొనుటకై వరోనెజ్ వద్ద శత్రువులు క్రొత్త రిజర్వుసేనలను యుద్ధములోనికి తెచ్చుచున్నారు. ఒక చోట గొప్ప జర్మను టాంకుదళము, పదాతిదళము రష్యావారి వైఫిల్‌దళముపై దాడులు గావించిరి. ఈ దాడులను మరలించి, సోవియటు సైనికులు ముందుకు నెట్లిరి. శత్రువుల తాలూకు శవములువేయి, తగులబడిపోయిన డజెనుటాంకులు యుద్ధభూమిలో పడియుండెను. టాంకులను ధ్వంసము చేయు యంత్రములతో కూడిన సోవియటు పటాలము మొకటి శత్రుదుర్గము నొకదానిని పట్టుకొని, నూరుమంది శత్రువులను చంపివేసెను.

జిమిలియాంస్కయా ప్రాంతములో ఘోరపోరాటము జరుగుచున్నది.

నవోసర్‌కాస్కు ప్రాంతములో శత్రుసైన్యములసంఖ్య హెచ్చుగా నుండుటచే, వారు మనలను చుట్టుముట్టకుండ చేయుటకై రష్యాసైన్యములు శత్రువులలో వేయిమంది చంపినమీదట వెనుకకుతగ్గి క్రొత్త రక్షణ శ్రేణుల నేర్పరుచుకొనిరి.

సోవియటుపోటు ప్రబలమగుచున్నది

లండన్, జూలై 24:—

రాయిటర్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

వరోనెజ్ యెదుట డానేనది పశ్చిమతీరమున తనసేనల ఎడమపార్శ్వముపై సోవియటుసైనికులు గావించుచున్నపోటు నాపుటకై జనరల్ వాన్‌బెక్ బలీయముగ తిరుగదాడులు గావించెను. కాని ఈ దాడులు నిరర్థకమయ్యెను. వరోనెజ్ ప్రాంతమునకు సోవియటు సైన్యములపోటు ప్రబలముగుచున్నట్లు కనబడుచున్నది. జూలై 10 తేది నుండియు జర్మనులు రష్యావారి ఒత్తిడికి లోనుగావలసిన వారైరి. అప్పటినుండియు సోవియటు టాంకులు, పదాతిదళములు చాల చురుకుగా పనిచేయుచుండెను. కాని తర్వాత రష్యావారి వుప్రదవము నెదుర్కొనుటకై జర్మనులు విస్తారముగా టాంకులను, పదాతిదళములను, శతఘ్నికలను, విమానములను సమకూర్చుకొనియున్నారు.

రష్యావారు ఇంకా కొన్ని వంతెనలు కట్టుకొనగలిగిరి

లండను, జూలై 24:—

వరోనెజ్ రంగమునుండి ప్రవదా పత్రిక విలేఖరి పంపిన ఈ క్రిందివార్తను మాస్కో రేడియో ప్రకటించెను:—

గురువారమునాడు మన సైనికులు డాన్ నదిమీద మరికొన్ని వంతెనలు నేర్పరుచుకొనగలిగిరి. అంతకు పూర్వము సోవియటు సైనికులు శత్రురక్షణశ్రేణులను భేదించి, జర్మనులను నదిపశ్చిమభాగమునకు వెళ్లగొట్టి మరియొక వంతెన నేర్పరుచుకొన గలిగిరి. శత్రువులు తరుచు దాడులు గావించుచున్నారు.

కోనిగ్సుబర్గ్‌పై రెండవ సోవియటుదాడి

లండను, జూలై 25:—

శనివారము వేకువజామున మాస్కో రేడియో ఈ క్రిందివిధముగా చెప్పెను:—

వాతావరణము బాగుగా లేకపోయినను, గురువారము రాత్రి సోవియటు విమానదళము కోనిగ్సబర్గందలి సైనిక, పారిశ్రామికలక్ష్యములపై దాడులు గావించెను. ఈ దాడి మూలకముగా నగరములో 12 మంటలు ఆకసమున కెగసెను. గొప్ప ప్రేళ్లుగూడ జరిగెను.

కాంగ్రెసునుంచి సి. ఆర్. రాజీనామా

చెన్నపురి, జూలై 25:—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు తమిళరాష్ట్రకాంగ్రెసు సభ్యత్వమునకు (సేలం) కాంగ్రెసు నాయకత్వమునకు రాజీనామా రాష్ట్రకాంగ్రెసుకు దాఖలుచేసిరని తెలియుచున్నది.

ఈజిప్టు యుద్ధము

(1-వ పేజి తరువాయి)

ము తగ్గినను జర్మను టాంకులకు అని జవాబు చెప్పగలుగుచున్నవి. ఈకొండయొక్క పడమటిఅగ్రమున బ్రిటిషువేగ కొద్దిగా వెనుకకు తగ్గవలసివచ్చెను.

జయించిన ప్రదేశములలో బలము కూడ తీసికొని, వాటిపై శత్రువు తిరుగుదాడు సలిపినమరలించు పద్ధతినే వెనుక బ్రిటిషు సేనానియగు వేవెల్ గారును, ప్రస్తుత జర్మను సేనాని యగు రామెల్ గారును అవలంబించుచున్నారు.

జర్మను రక్షణ సన్నాహము లేచోట బలహీనముగా నున్నవో తెలిసికొనుటకు కూడా కొలదిట్రాంకులను వీరు పంపుచున్నారు.

శత్రువు బలహీనముగా నున్నచోట దూసుకొనిపోవుట వీరి సంకల్పము.

పోరాటములో జర్మను సైనికస్థానము ఎక్కువే.

అలామీన్ ప్రాంత ఉత్తరభాగము

అలామీన్ ప్రాంత ఉత్తర భాగములో బెలెలెయిసాకొండ పూర్తిగా ఆస్ట్రేలియనుల చేతిలోనే యున్నది. వారు మొట్టమొదట బయలుదేరిన స్థలములకన్న ఇప్పుడు చాలా ముందుకు వున్నారు. ఎల్‌మఖాడ్ కొండ మీదను టిలెలెయిసా ప్రదేశములో సైలు మార్గమువద్దను ఆస్ట్రేలియనుసేన పాదు కొని బలపడుచున్నది.

అలామీన్ ప్రాంత దక్షిణభాగము

అలామీన్ ప్రాంత దక్షిణ భాగములో బ్రిటిషుసైన్యము ముందుకునడచని రెండుముఖ్యమైన స్థలములను పట్టుకొనెను.

మెర్సామట్రూపై బ్రిటిషు యుద్ధనావలదాడి

మెర్సామట్రూపై నిన్నరాత్రి బ్రిటిషు యుద్ధనావలు ఆరుసార్లు దాడిగావించి సుమారు 2 వేల ఫిరంగిగుండ్లను ప్రయోగించెను. మబ్బు దట్టముగా గ్రమ్మియుండుట చేత ఎంతనష్టము కలిగెనో నిర్ణయించుటకు సరిగా వీలుకలుగలేదు కాని రేవు ప్రదేశమునకును, అచ్చటనున్న కట్టడములకును చిన్న శత్రునావల కనేకమునకును బాగా దెబ్బలు తగిలినట్లు తెలిసినది. కొస్తానుండి జర్మను విమానవిధ్వంసక ఫిరంగులు బ్రిటిషు యుద్ధనావల నుద్దేశించి గుండ్లు ప్రయోగించెనే కాని అవి తగులలేదు. ఒక శత్రునావకు బాగా దెబ్బతగిలినది. బ్రిటిషు నౌకాదళమునకు సంబంధించిన విమానములు పైకెగిరి యెచ్చట గుండ్లు ప్రేల్చవలెనో బ్రిటిషు యుద్ధనావలకు గుర్తు చూపుచుండెను.

మెర్సామెట్రూకు చేరిన జర్మను యుద్ధసామగ్రి నాశనమైనదనియు, ఈ రేవులో జర్మను యుద్ధసామగ్రి యిక దిగుటకు వీలులేకుండ రేవు చాలావరకు పాడైనదనియు బ్రిటిషు వైమానికులు చెప్పిరి.

బ్రిటిషు విమానసంరంభము

బ్రిటిషు విమానబలము ఎదురులేకుండ విహరించుచున్నది. అమాంతముగా క్రిందకుదిరి బాంబులువేయగల జర్మను స్టూకా డైవు బాంబరు విమానములను అధికవేగముగల బ్రిటిషుఫైటర్లు అవలీలగా కూల్చివేయగలుగుచున్నవి. ఈజిప్టులో జర్మను డైవుబాంబరు విమానము పనికివచ్చుటలేదు. డైవుబాంబరులంత ప్రయోజనకరముకావని బ్రిటిషుప్రముఖులు తెలిపినమాట ఈజిప్టులో సార్థకమగుచున్నది. అలామీన్ ప్రాంత మధ్యభాగంలో 4 స్టూకా డైవుబాంబర్లు ఒక్కక్రుతిలో కూల్చబడెను.

నిన్న ఎల్‌డాబాపై బ్రిటిషువిమానములు దాడిచేయగలి 24 శత్రువిమానములను నాశనము చేసెను. నాలుగురోజులలో ఎల్‌డాబా పూకా విమానాశ్రయములలో నూరు శత్రువిమానములు ధ్వంసమగుట గొప్ప విశేషము.

టోబ్రూకు రేవులో రెండునావలకు నూటిగా బాంబుదెబ్బతగిలి ఒకటి పూర్తిగా తగులబడిపోయినది.

యుద్ధరంగములో కొన్నివందల శత్రుసైనికరవాణాశకటములు, పెట్రోలునిలువలు నిశ్శేషమైనవి.

అమెరికా క్రొత్త సేనలు

ఇంగ్లాండుకు చేరినవి

లండన్, జులయి 24:—

అమెరికా క్రొత్త సైనికదళములు ఒక పెద్ద కాన్వాయిలో అట్లాంటికును దాటి ఇంగ్లాండు చేరినవని అమెరికా సైనికాధికారులు గురువారం తెలిపినట్లు న్యూయార్కు రేడియో తెలుపుచున్నది. ఎక్కువ సంఖ్యాబలము గల సైన్యమే వచ్చినదని తెలుస్తున్నది. క్రొత్తగా వచ్చిన సరుకుల విషయాలు తెలియకపోయినను ప్రయాణికులు వారికి సంబంధించిన యితర పనివారు కూడా యీ జట్టులో నుండినట్లు కిటికెలు తెలుపుచున్నది.

విశ్వనాథదాసుగారి కేసు

బరంపురం, జూలై 25:—

ఒరిస్సా మాజీ ప్రధాని విశ్వనాథదాసుగారిపై డిఫెన్సురూల్సు ప్రకారం గల కేసు విచారణ తిరిగి నిన్నను గుమ్మారు జిల్లా జీవలు మేజిస్ట్రేటుగారు రసూలుకొంటలో నిన్న ప్రారంభించిరి. ఏప్రిలు 19 వ తేదీన దాసుగారు ఉపన్యసించినందుకు అరెస్టు చేయబడిరి.

బి. దాసుగారు తమ వాయిద్యాలలో తన ఉపన్యాసం సరిగ ప్రాసిక్యూషనువారు వ్రాసుకోలేదనియు, సందర్భం తప్పించి, విడిశ భాగములో వ్రాసుకొనిరని తెలిపిరి. వ్రాతవాయిద్యాలము దాఖలుచేయుడు నని రి. కేసు ఆగస్టు 1 తేదికి వాయిదా వేయబడెను నేడు ప్రాసిక్యూషను సాక్షులు క్రాసు పరీక్ష చేయబడిరి.

బీరకిశోరరాయిగారు ఒరిస్సా అడ్వకేటు-జనరలు, గంజాం పబ్లికు ప్రాసిక్యూటరు కేసునడుపుచున్నారు. (స్వ. వి.)

ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మిక సంఘం

15 వ వార్షికోత్సవం

మద్రాసు, జూలై 25:—

ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మిక సంఘం 15 వ వార్షిక సమావేశం ప్రారంభోపన్యాసము నొసంగుచు మోహనకుమారమంగలంగారు, భారతీయప్రజలు శత్రులదాడి నెదుర్కొనుటకు రక్షణకు తగు యేర్పాటులు చేయవలెనని కమ్యూనిస్టులు నేడు కోరుచున్నారు. అది చీనా రష్యాలకొరకు గాక తమకొరకే చేయుమంటున్నారని తెలిపిరి. చీనా రష్యాలు యింతకాలం ఆక్రమణాజ్యాలదాడిని ఎదుర్కొని నిరోధించుటచేతనే ఇండియాకు ముప్పురాలేదు. లేకుంటే నీ డీసభ జరుగుటకు వీలుండేది కాదనిరి.

ఆర్. కుప్పుస్వామినాయకరుగారు అధ్యక్షత వహించిరి.

కె. వెంకటస్వామినాయుడుగారు ఎర్రజెండా ఆరోహణం జరిపిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు, రయిల్వే కార్మికుల జీవితవ్యయ ప్రమాణం చాలతక్కువగనున్నది. వారిస్థితి బాగుచేయకున్నచో చాల చిక్కు లేర్పడునని తెలిపిరి. పలువురు ప్రతినిధులు కార్మికులయెడ ప్రభుత్వమువారి అశ్రద్ధను నిరసించుచు ఉపన్యసించిరి.

ఎ. జి. వెంకటాచారిగారుపన్యసించుచు, బర్మా మలయా యుద్ధాల అనుభవం బట్టి తెలుసుకోవాలనియు, ప్రజలు ప్రభుత్వము మనఃస్ఫూర్తి గలసి పనిచేస్తేగాని శత్రుదాడి నిరోధించుట కష్టమనిరి.

అసిస్టెంటు ఇంజనీరులను చేర్చుకొనుట

ఇరువురు క్రొత్త అసిస్టెంటు ఇంజనీరులను బ్రాహ్మణేతరులు లేక షెడ్యూల్డు తరగతులనుండి తీసుకునవారిని యిద్దరిని నియమించుట సజానుమాసంలో మదరాసు ప్రభుత్వం వారు ఉత్తరువు చేసిరి. ఆ రెండు సంఘాలలో అర్హత గలవారు దొరకని పక్షమందు వరుసగ యీ దిగువ సంఘాలలోవారిని అర్హతగలవారిని నియమింపవచ్చునని ఉత్తరువుచేసిరి. ముస్లిములెనిచో ఆంగ్లో ఇండియను, క్రైస్తవుడులేనిచో బ్రాహ్మణుడు రెండు ఖాళీలు ఒకేసంఘంనుండి నింపరాదు.

విద్యార్థి గ్రాంటులు

అర్హత గల షెడ్యూల్డు తరగతి విద్యార్థులకు లేబరుకమిషనరు యిచ్చునటువంటి బోర్డింగు [భోజనం] గ్రాంటులు, ధరలు పెరిగిన కారణమున జులయి 1 నుండి పెంచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. రూలుకు తక్కువ యిస్తున్నవారికి యింకోరూపాయి, రూ 5 లకుపైన యిచ్చుచున్నవారికి యింకో 0-8-0 అధికంగా యిచ్చుటకు ఉత్తరవు చేసిరి.

దేశీయ వైద్యుల మహాసభ

మదరాసు, జులై 25:—

దేశీయవైద్యుల రిజిస్ట్రేషనుగూర్చి ప్రభుత్వంవారి ఉత్తరువు చర్చించుటకు రేపు ఆదివారం 26 వ తేదీ 3 గంటలకు కీల్పాకులో దేశీయవైద్యపాఠశాలకు ఎదురుగ ఓంకార కోటి భవనమునందు మహాసభ డా॥ ఎ. లక్ష్మీపతి బి. ఎ., ఎం. బి. సి. ఎం. గారి అధ్యక్షతన జరుగును.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూలై 25:—

వి. ఎక్. కుప్పుస్వామి, ఐ. సి. ఎస్. లోకలు అడ్మినిస్ట్రేషను ప్రభుత్వకార్యదర్శి ఆగస్టు 1 వ తేదీనుండి ఒక నెల వెలుపలంగ బడిరి. కె. రామనిమోహన, ఐ. సి. ఎస్ గారు, లోకలుబోర్డ్సు ఇన్‌స్పెక్టరు వారి స్థానే కార్యదర్శిగ పనిచేయుదురు. మోహనగారిస్థానే లోకలుబోర్డ్సు ఇన్‌స్పెక్టరు యొక్క పెర్సనలు అసిస్టెంటుగాను పని చేయుదురు.

ఇది మీ చర్మమునకు చల్లదనము నొసగి రేగకుండునట్లు చేయును

చర్మము రేగిపోకుండునట్లు చేసికొనుటకు అవకాశ మున్నప్పుడు ఎండులకు ఆవస్థపడవద్దు! కూటికూరటాల్కం పౌడరు "Cuticura Talcam Powder" వాడుటవలన కలుగు సుఖమును వేలకొలది స్త్రీలు తెలిసికొనియున్నారు. అతి సున్నితమైన చర్మమునుకూడ అది మృదువుపరచును. కూటికూర టాల్కం "Cuticura Talcum" ప్రత్యేకపద్ధతి ననుసరించి తయారుచేయబడినది. దానిలో వైద్యసంబంధమైన నమూనాలు చేరియున్నవి. సామాన్యమైనకు ఫేస్ పౌడర్లకంటె చర్మమునకు దానివలన యెక్కువ చల్లదనము, సుఖము కలుగును. చర్మము రేగినచోట దానిని కొంచెము చల్లుము. వెంటనే చల్లదనము కలుగును. అది వేసవిలో యింకిన పిమ్మట చల్లదనము, ఆనందము కలుగును. స్త్రీలందరు దాని సువాసనను మెచ్చుకొనుచున్నారు.

కూటికూర Cuticura డబ్బాను నేడే కొనుడు! మీ కుటుంబములో అందరికి అది అమూల్యమైనది.

అందరు కెమిస్టులవద్దను, బజారులలోను దొరకును

కూటికూర టాల్కం పౌడరు
CUTICURA TALCUM POWDER

పరిస్థితులు చక్కబడినపుడు రవాణాలు ప్రారంభింపబడును.

వాటికి ఎట్టి స్వాగత మివ్వబడును!

HUNTLEY & PALMERS BISCUITS
READING · ENGLAND ESTABLISHED 1826

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే నోటీసు

గుంటూరులో కాలామస్తాన్ ఉరుసు.

యుద్ధ పరిస్థితులవలనను, రైలుబండ్ల సర్వీసు తగ్గింపబడినందువల్లను ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు గుంటూరులో జరుగు కాలామస్తాన్ ఉరుసుకు పోదలంచిన ప్రయాణీకులకు ప్రత్యేకపు ఏర్పాట్లను చేయజాలరు.

అందుచే మామూలు రైళ్లలో గల స్థలమునకు సరిపోవు టిక్కెట్లను అమ్మిన తర్వాత బుక్కింగు నిలిపివేయబడును. కావున ఈ ఉత్సవమునకుగాను గుంటూరునకు ప్రజలు వారి సౌకర్యము కొరకే ప్రయాణము చేయవద్దని తెలియజేయుచున్నాము.

రు 10,000 ల గడియారములు ఉచితము

మా "జాహర్-ఇ-హుస్న్" (రిజిష్టర్డు) ఔషధము వాడినచో వెండ్రుకలు రాలిపోయి తిరిగి అచట మొలవకుండ పోవును. అచటి చర్మము మృదువుగా నుండును. బుడ్డి ఖరీదు రు 1-15-0 లు. పోస్టేజీ వేరు. ఒకేసారి 3 బుడ్డి ఖరీదు రు 5/-లు.

ఈ ఔషధవ్యాప్తికి ఒక మ్యూటర్‌స్టువారి, ఒక్కరు పాకెట్ న్యూగోల్డు ఉచితముగా నిచ్చుచున్నాము.

మరా:—ఈ మందు నుణమివ్వనిచో వెల్చివేయవలెను. 3 బుడ్లుకొనువారికి 3 మ్యూటర్ వాచీలు, 3 తులాల పాకెట్ న్యూగోల్డు ఉచితము. పోస్టేజి ఉచితము. 4 (2-94)

AMAR AYURVEDIC PHARMACY, (A. Pt. M.)
Post Box 232, LAHORE.

కడుపునొప్పిచే బాధితుడవా?

నీవటుల కానవసరము లేదు!

నీ కడుపులో మంటబెట్టు ప్రదేశము కలదను స్వాభావిక హెచ్చరిక కడు ఆనొప్పియే తార్కాణము. బహుశ కడుపులో అధిక పులుపుచే ఏర్పడిన పుండువలన నైయుండును.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర ను తీసికొనుడు. పేరుపొందిన బ్రిటిషు ఆస్పత్రులచే నియమించబడి నాలుగురకముల ఔషధములు కలసిన యీ యద్భుత ఔషధము ఆజీర్తిని పోగొట్టి, పులుపు తగ్గించి, నొప్పి నివారించి, మంటబెట్టు తావులను నయమగునట్లు చేయును. పిత్తము, గుండెమంట, దవడ మొదలను జబ్బులు రానేరవు. నీసీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుడు. ప్రతి ప్యాకెట్టు మీద నందు ట్రేడ్ మార్కు యున్నూ అలెక్స సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
NONE IS GENUINE MACLEAN BRAND WITHOUT THIS SIGNATURE
Alex C. Maclean

అజంతా చిత్రాలు

ఆనాడు ఏనాడో వ్రాసిన అజంతా చిత్రాలలోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆ కళాకోమలత్వాలు యీనాటి గృహిణీమండలిలో అరుదగు మాతృత్వానికి అర్హతనిచ్చే పరిపూర్ణారోగ్యం యీనాటి స్త్రీలలో లోపించింది. విడువకుండా "అరుణ" వాడితే ప్రత్యేకంగా స్త్రీలకు ఏర్పడే గర్భసంబంధమైన రుగ్మతలు అన్నీ తప్పకుండా అంతరిస్తాయి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

అరుణా

ఋతు సంబంధ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనము.

(అన్ని మందుషాపులలోను దొరకును)

ఆయుర్వేదాశ్రమము
79, గోపకృష్ణనారాయణస్వామి చెట్టిరోడ్,
త్యాగరాయనగర్,
మద్రాసు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోకులపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఫోర్టు సెంటు జార్జి గెజిటు

(21—7—42)

అభివృద్ధిశాఖ

శ్రీ యస్. సీతారామపాత్రుడుగారు గుంటూరులో వ్యవసాయశాఖ తాత్కాలిక డిప్యూటీ డైరెక్టరుగా నియమింపబడిరి.

హోము డిపార్టుమెంటు

ఆర్. శ్రీనివాసరావు పతిగారు చిత్తూరులో గౌరవ మేజిస్ట్రీటుగా నియమింపబడిరి.

స్పెషలు

శ్రీ వి. యస్. రామస్వామిశాస్త్రిగారు సెలవునుండి రాగానే ప్రభుత్వ ప్రచారశాఖ ఆఫీసరుగను, ప్రత్యేక పత్రికా సలహాదారుడుగ నియమింపబడిరి.

వ్యవసాయశాఖ

సాదతుల్లా ఖానుసాహేబుగారు కాకినాడనుండి ఉత్తర గుంటూరు డివిజను వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరుగా మార్చబడిరి. శ్రీ టి. బుచ్చిరెడ్డియరావు నాయుడుగారు వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు మదరాసునుండి చిత్తూరు సెంట్రలు డివిజనుకు మార్చబడిరి.

పోలీసుశాఖ

డబ్ల్యూ. కారల్సన్ గారు కోయంబత్తూరు జిల్లా పోలీసు ఇన్‌స్పెక్టరు కర్నూలు జిల్లా నంద్యాల సబ్ డివిజను తాత్కాలికపోలీసు డిప్యూటీ సూపర్నెంటుగా నియమింపబడిరి.

చక్కెర వ్యాపారస్థులకు లైసెన్సు

ప్రభుత్వ ఉత్తరువు

మదరాసు, జూలై 23:—

మదరాసు రాష్ట్రమునందున్న చక్కెర టోకు వ్యాపారస్థులందరు (ఆగస్టు 1 వ తేదీ నుండి లైసెన్సులేనిది చక్కెర విక్రయింపరాదని ప్రభుత్వం హెచ్చరిక ఉత్తరువు చేసిరి. సివిలు సప్లయి కమిషనరు, లేదా గ్రెయినుకంట్రోలు ఆఫీసరువద్ద లైసెన్సు పొందవలెను. చక్కెర టోకునకొని విక్రయించి పంచిపెట్టు వ్యాపారస్థులందరికి యీ లైసెన్సుఉండాలి. 1942 మే 1 వ తేదీకి పూర్వం ఒక ఏడాదినుండి వ్యాపారం చేస్తున్నవారు మాత్రమే యీ లైసెన్సుకి అర్హులు.

చర్మములను యెగుమతి చెయ్యగూడదు

ఢిల్లీ, జూలై 23:—

సైనికులకు కావలసిన బూట్సును కుట్టుటకు పనికివచ్చే చర్మములను ఇండియా నుంచి వర్తకులు యెగుమతి చెయ్యగూడదు, అని ఇండియాదొరతనమువారు ఉత్తరువు చేశారు. ఈ వుత్తరువుగల ఎక్‌స్ట్రార్డినెరీ గెజెటు నేడు ప్రకటించబడెను.

కీ॥ శే॥ డి.బి.కృష్ణమూర్తిగారు

మదరాసు, జూలై 23:—

కడపలో జిల్లాజడ్జిగావున్న డి. బి కృష్ణమూర్తిగారికి అతిమూత్రవ్యాధి వున్నది దానివల్ల రాచకురుపు కలిగింది. దానికి శస్త్రచికిత్స చేయించుకొనుటకు కృష్ణమూర్తిగారు యీనెల 20 వ తేదీని మదరాసు జనరలు హాస్పిటలులో చేరారు. నేడు వుదయమున వీరు జనరలు ఆసుపత్రిలోనే చనిపోయారు. వీరికి 53 యేళ్లున్నాయి. 1919 ఆగస్టునెలలో వీరు మొదట డిస్ట్రిక్టు మునసబు పదవిలో చేరారు.

కోటంరాజు రామారావుగారి అపీలు

లక్నో, జూలై 23:—

లక్నోలో నేమనలు హెరాల్డు పత్రిక సంపాదకుడు కోటంరాజు రామారావుగారి మీద తేబడిన మానహష్టపు కేసులో లక్నో జిల్లాజడ్జి రామారావుగారికి శిక్ష వేశాడు. దీనిమీద రామారావుగారు అయోధ్య హైకోర్టులో అపీలుచేశారు. ప్రధాన న్యాయమూర్తి సర్ జార్జి థామసుగారు ఆగస్టు 24, 25, 27, 29 తేదీలలో యీ అపీలును సరించి విచారణ చేస్తారు. సంయుక్తరాష్ట్రాలలో వెనుక మంత్రిగా వుండిన డాక్టరు కె. ఎన్. కట్జుగారు రామారావుగారి పక్షమున వాదిస్తారని తెలిసింది. ఈ కేసులో రామారావుగారికి లక్నో జిల్లాజడ్జి 6 నెలలు విడిక్షైదున్నూ 750 రూపాయలు జుర్మానాయున్నూ, దానిని చెల్లించకపోతే మరి మూడునెలలు విడిక్షైదున్నూ విధించాడు. హైకోర్టువారు రామారావుగారిని జామీనుమీద విడుదలచేశారు.

మదరాసు రేడియో

ఆదివారం, జూలై 26

(211; 41.27; 60.98 మీటర్లు)

తెలుగులో వార్తలు, ఉద. 7-30 గం మధ్యా. 2-5 గం; సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు, ఉద. 8-0 గం. మధ్యా. 1-30 గం॥ సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. బదులుబాడి. సాయం. 6-10 గం. వాణిజ్య వార్తలు, సాయం. 6-15 గం. స్థానికవార్తలు ప్రకటనలు. రాత్రి 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం రాత్రి 9-30 గం. నుండి 10-0 గం.

పిల్లలకై ప్రసారం. (తెలుగు) యూనివర్సిటీలకై ప్రసారం. రాత్రి 7-0 గం. యుద్ధంయొక్క తమాషాసంభవాల గూర్చి ప్రసంగం. రాత్రి 9-0 గం.

కే. వి. జానకి (గాత్రం) ఉద. 8-30 గం మధ్యా. 2-30 గం. "మహాశ్వేత" కన్నడ నాటకం. ఉద. 9-0 గం. ఏ. ఐ. ఆర్ వాద్యసంగీతం. మధ్యా. 2-10 గం. యం. మణ్ముగసుందరం (గాత్రం) సాయం. 4-0 గం. రాత్రి 9-30 గం. పి. యం. జయరాజన్ (ఫిడేలు) ఆంగ్లసంగీతం సాయం. 4-30 గం. ఆర్. యస్. గోపాలకృష్ణన్ (ఫిడేలు) సాయం. 5-0 గం. రాత్రి. 7-15 గం. జంత్రపమ్మేళనం. సాయం. 5-45 గం. కన్నడం (తమిళనాటిక) సాయం. 6-45 గం తిరుచినాపల్లిలో వలె. "కళీదాసు" కుంభకోణం యస్. వాదిరాజభాగవతులచే తమిళమున హరికథ. రాత్రి 8-0 గం.

రికార్డులు ఉద. 7-0 గం; 7-40 గం; 8-10 గం; మధ్యా. 1-35 గం; సాయం. 4-50 గం; 6-20 గం; 6-35 గం.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 25:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం 46-8-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం 97-0-0 98-0-0

ఎక్సు సెల్లర్ 100-0-0 101-0-0

టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి 12-9-9

ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సు సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 130-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.

నెల్లికుప్పం	32-2-6
మదరాసు ధర	34-2-9
"సక్రా"	37-4-9
"మాండియా"	36-12-9
"మోతిపూరు"	37-9-9
"కాన్‌పూరు" (గోఆల్టెనూర్కు)	37-2-9

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జూలై 24:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై.

34/2 నిప్పాన్ చలవరకం	19-8-0
34/2 కనుగ చలవరకం	20-8-0
34/2 నిప్పాన్ చలవరకం	—

జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)

ఫూజి 40-0-0 (150 సెం. 1)	జోతి 40-8-0
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	46-0-0
2/120 సెమలి	స్టాకులేదు
2/120 స్టార్ ఎలిఫెంటు	,,

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

మధురమిల్లు నూలు 20 సెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	10-12-0
40 సెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	8-6-0
60 సెం (5 పౌనులు) బూడిదెరంగు	13-12-0
80 సెం (5 పౌనులు)	17-8-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	10-12-0
40 సెం రంగవిలాస్ (10 పౌ)	16-12-0
40 సెం కామధేను (10 పౌను)	16-12-0
60 సెం పయనీరు (5 పౌ)	13-12-0
60 సెం (5 పౌ)	13-8-0
80 సెం. పయనీరు (5 పౌనులు)	18-12-0
80 సెం.	18-0-0
100 సెం. పయనీరు ,,	26-4-0
,, ఇతర రకాలు ,,	24-8-0
28 సెం (10 పౌ)	13-8-0
32 సెం ,,	13-12-0
30 సెం ,,	14-0-0

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూలై 24:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బౌన్సు బాల్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జూలై 24:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పౌ	65¼	65¼
కాన్‌సోల్సు 2½%	83-1/16	83-1/16
కన్వర్షనులోను 3½	108/-	108/-
యుద్ధపత్రములు 3½	106/-	105/-
ఫండింగులోన్ 4%	115-3/4	115-11/16
విక్టరీబాండ్లు 4%	115-5/8	115-5/8
చార్టర్డు బ్యా॥ ఐ. ఎ. & సి.	6-1/2	6-3/8
ఈస్టరను బ్యాంకు పౌ	4-1/2	4-1/8
హాంగ్‌కాంగ్ ష్యాంఘేబ్యాంకు	55/-	54½
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	28/-	27½
ఇండియన్ ఐరన్ అండు స్టీల్	40/-	40/-

లండను మారకము

లండను, జూలై 24:—

తంతెమీద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¾	4.03½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూలై 24:—

	గురువారము క్లోజింగు	శుక్రవారము క్లోజింగు
అక్టోబరు	18.55/18.56	18.57/18.57
డిసంబరు	18.68/18.70	18.69/18.72
జనవరి	18.72/18.72	18.73/18.73
మార్చి	18.83/18.86	18.84/18.84
మే	18.90/18.90	18.91/18.91
జూలై	18.94/18.94	18.95/18.95
నుధ్యరకము హాజరు	19.91	19.94
October (Highest)	18.57 at	14.58
,, (Lowest)	18.44 at	10.03

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూలై 24:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండనుమీద	4.03¾	4.03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూలై 24:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	215-4-0
ఉమ్రా	(జూలై)	199-12-0
బెంగాల్	(జూలై)	194-0-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	216-8-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	212-8-0
కొత్తకంట్రాక్టు	(జనవరి)	359-4-0
,,	(మార్చి)	351-8-0
,, అత్యధికధర	(జనవరి)	363-0-0
,, అత్యల్పధర	(జనవరి)	358-8-0

దూదిధర మందంలో నిలుకడతో ప్రారంభమై బేరంవల్ల పెరిగి తరువాత లాభనిస్సయం చేత మందగించెను. మళ్లీ కొంత పెరిగి తక్కువలో ముగిసెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూలై 24:—

అవిసెగింజలు (సెప్టెం) రూ 9-6-3

వేరుసెనగల మార్కెటు మూయబడెను.

(అ. ప్రె.)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 25:— 12-30 గం

పవరను 1-కి	(బోనుధర)	39-0-0
పవరను 1-కి	(బిల్లరధర)	39-1-0
మింటుబార్ గోల్డు తు॥ 1-కి	(రెడి)	51-15-0
,, ,,	(నాయి)	52-1-0
గోల్డుమూసా తులము 1-కి		51-9-0
సీమ వెండి తులము 100-కి	(రెడి)	85-4-0
వెండి ,,	(వాయి)	84-4-0
వెండి తులం 1-కి		0-14-0

కానండి

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు

దేశానికి సహాయంచేయండి:

ఆయుధాలతో —



విమానాలతో —



అధికసంఖ్యాకులకు పనులుకల్పించుటతో —

మీకై సమకూర్చుకొనండి:

సురక్షితమైన మదుపుపెట్టుట;

పూచీపూర్వకమైన అసలు వడ్డీలాభాలు;

సుస్థిరమైన భవిష్యత్తు.

TG. P.36

మీ పోస్టాఫీసువద్ద పొందనవును. ప్రతి రు. 10 లకు రు. 3/9 ల లాభం

ఇండియా సమరశ్రేణిని నిర్మింపుడు

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

(జూన్ 20-వ తేది నుండి)

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 5 15	ఉ. 8 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ.7 30	రా 7 15
పూరీ ప్యాసింజరు	రా. 7 55	ఉ. 11 50
బిట్రగుంట ప్యాసింజరు	మ. 12 40	మ. 3 15
బొంబాయి మెయిలు	సా. 6 40	ఉ. 6 5
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	సా 6 10
రాయిచూరుప్యాసింజరు	ఉ. 9 25	సా. 4 20
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 45
బెంగ్లూరు మెయిలు	రా. 9 0	ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 15	మ. 2 45
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 0	రా. 8 50
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 10	ఉ. 5 45
జోలార్పేటప్యాసింజరు	మ. 12 30	మ. 2 25
అరక్కోణంకాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 6 35
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 7 10	ఉ. 7 15

ఎగ్మూరు

ఇండోసీలోనుఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ.7 40
మెట్టూరుప్యాసింజరు	ఉ. 6 20	రా. 7 20
తిరువేంద్రం ఫాలిప్యా॥	రా. 8 45	ఉ. 6 45

కాన్గ్లైను

తిరుచినాపల్లి ఎక్స్‌ప్రెస్	రా. 10 55	—
తిరుచినాపల్లి ఫాలిప్యా॥	—	సా. 4 0
తిరువేంద్రంఎక్స్‌ప్రెస్	రా. 7 30	ఉ. 7 5
ధనుష్కోటి ఫాలిప్యా॥	ఉ. 10 15	మ. —
ధనుష్కోటి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 20	—

బీచి

కోడేచరం ప్యాసింజరు	సా. 6 2	ఉ. 9 24

సారిడాన్



ఆసుపత్రినుంచి వనవిహారమునకు

అమ్మయ్య!

కవిరాజ యన్. యన్. సేన్ సిద్ధమకరధ్వజంతో బ్రతికాను.

సర్వరోగములకు చింతామణి.

ఒక్కవారమునకు రు. 3 - తులం రు. 80.

KAVIRAJ N.N. SEN & CO. LTD., 18/1, Lower Chitpur Road, CALCUTTA.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు వి॥ గోదావరి.

నరసూస్ టీ కాఫీ

శ్రేష్ఠతలో ధరలో అసమానము

రుచిలోగాని ధరల అనుకూలతలోగాని యితరములు - మిమ్ము తృప్తిపరచలేవు.

మిగిలిన వివరములకు మెయిల్ ఆర్డరులకు దినువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హెడ్డాఫీస్, సేలం.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన బేవిళ్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేక బాధలు పడుదురు. వీటి కన్నింటికీ కారణము గర్భములోని బిడ్డయొక్క అవసరములవ బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసు చేయుచున్నారు. ఈ మందు కడుపులో కూడుకొనిన వికారములను కలిగించుచున్న ఆమ్లమును (Acid) కడుపులో అపాయకరమైన ఏవిధమగు వాయువును (Gas) సహా కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేరులను మెల్లగా కడుపు సరియైన స్థితిలో దెట్టి బాధలేకుండా విరేచనములను కలిగించుచుండును. తీర్థకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు పుపయోగించిన కోటిలోనుండి పండ్లకు చేరుచున్న ఆమ్లమును తగ్గించి వేయుటకు ఫిలిప్సు ఏ విధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచి దుకాణములలోను కుప్పులవద్దను 4 రకముల పరిమాణములలో 12 రూపాయల విలువలోను లభించును. మంచి వాడకపరచు సూచనలతో ఉచితము. ముఖ్యముగా గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి ప్రచురించినది. దీనిలో వీడుకొనగల పరిపోలు విశేషములు రాయబడినవి. M-33 V.

బహిష్టు, గర్భము ఏ కారణము చేతనైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుచి ప్రవర్తిని", గవర్నమెంటు రిజిస్టర్డు, నిజారసము. 3 బా రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యాప్తి" గవర్నమెంటు రిజిస్టర్డు గర్భములోనికి అగ్రగామియు, చిరకాల పరీక్షా ప్రావీణ్యము కలిగియుండును. శాస్త్రీయముగా నుండుటకు రు. 3/- తొలి కాలము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 308.

తిరువత్తియూరులో కలరావ్యాధి

హెల్తు ఆఫీసరు ప్రకటన

మదరాసు, జూలై 23:—

మదరాసు కార్పొరేషను హెల్తుఆఫీసరు యీలాగు వ్రాశారు.

"తిరువత్తియూరు సంతాయపేట్టకు సంబంధించిన ప్రాంతములోని కుప్పములో తొందరికి కలరావ్యాధి సోకినట్లు వార్త వచ్చినది. ఆప్రాంతములో కలరా పూర్తిగా తగ్గిపోయినదని మేము ప్రకటించి చాలా రోజులు మదరాసు నగరములోని ప్రజలెందరున్నూ అక్కడికి వెళ్లగూడదు. ఈవ్యాధి సోకినను, సోకినట్లు అనుమానము కలిగినను కూడా వెంటనే రోగిబంధువులు పోలీసువారి ద్వారా హెల్తుఆఫీసరుకు గాని, దగ్గరలోవున్న కానిటరీ యిన్స్పెక్టరుకు గాని రిజిస్ట్రేషను వాస్తవమును మెడికలు ఆఫీసరులకు గాని తెలియజేయవలెను."

మదరాసు నగరవాసులకు హెచ్చరిక

తిరువత్తియూరు మదరాసుకు చాలా చేరువగావుంది. కలరా తగిలిన వారిదగ్గరవున్నవారివల్లనే యీవ్యాధి వ్యాపిస్తూవుంటుంది. నగరంలో ప్రజలందరు కలరా టీకాలను వేయించుకోవలెను. దగ్గరగావున్న మెడికలు రిజిస్ట్రారు కచేరీకి వెళితే అక్కడ ఉచితముగా నే టీకాలను వేస్తారు. వండబడిన ఆహారపదార్థములు వేడి వేడిగా వుండగానే వాటిని తినవలెను ఆ పదార్థములమీద యీగలు వాలగూడదు. దుమ్ముపడగూడదు. గనక వాటిమీద మూతలు పెట్టవలెను. మామూలు నీళ్లు విరేచనాయినాకూడా వెంటనే డాక్టరుకు తెలియజేయవలెను. డాక్టరులు తమకు తెలిసిన కేసులనుగురించి వెంటనే ఫోనులో కార్పొరేషను హెల్తుశాఖవారికి తెలుపుతూవుండవలెను."

చందనకాపు అభిషేకం

తిరువత్తియూరు శ్రీ పడువుడైయంబాళ్ దేవత చందనకాపు అభిషేక ఉత్సవము జూలై 26 వ తేదిని మర్కంటైలు బ్యాంకి ఉద్యోగుల ఉభయముగా జరుపబడును.

మదరాసు కార్పొరేషను సభలు

మదరాసు, జూలై 25:—

యుద్ధభయముప్రకు కుటుంబాలను చెన్నపట్నంయండి పంపుటకు కార్పొరేషను ఉద్యోగులకు అడ్వాన్సులు ఇచ్చియుండిరి. నగరంలో ప్రస్తుతంఆహారపదార్థముల వెలలు అమితంగా పెరుగుటవల్ల వారి జీతాలుయిప్పటి ఖర్చుకు చాలుటలేదనే కారణమున అడ్వాన్సు సొమ్మును 1943 మార్చి నెలరరకు పట్టుకోరాదని తీర్మానించుకొనదానిని 12 మంది సభ్యులు సంతకంచేసి మేయరుకు పంపిరి. ఆ తీర్మానం చర్చించుటకు జూలై 28 వ తేదీ సాయంత్రం 5 గంటలకు భవనంలో కార్పొరేషను ప్రత్యేక సభ జరుగును. అదేరోజు సాయం. 5-15 గం. సాధారణ సభ జరుగును.

మదరాసులో ఇంధనపన్నులు సగం తగ్గించవలెనని తీర్మానించుటకు కార్పొరేషను ప్రత్యేకసభ జరుపవలెనని 30 మంది కార్పొరేషను సభ్యులు మేయరుకి విన్నపం పంపిరి.

సర్ మహ్మదుఉస్మాన్‌గారు

మదరాసు, జూలై 24:—

వైస్రాయి కార్యనిర్వాహకసభ్యుడు గౌ॥ సర్ మహ్మద్ ఉస్మాన్‌గారు రేపాళ పుదయము గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో ఢిల్లీకి వెళ్లిరి. పురప్రముఖులనేకులు స్టేషనులో వారికి వీడ్కోలొసగి సాగనంపిరి.

పెట్రోలు కావన్లు

మదరాసు, జూలై 24:—

ప్రైవేటు మోటారుబండ్లకు మోటారు వైహికల్సుకు అక్టోబరు 31 వ తేదీతో అంతమగు మూడుమాసాలకు పెట్రోలు కావన్లు ఇంకా నెల 25 వ తేదీనుండి పోలీసుడిప్యూటీ కమిషనరు (ట్రాఫిక్ లైసెన్సింగుశాఖ) వారి కార్యాలయమున యివ్వబడునని ప్రకటింపబడుచున్నది.

ఉద్యోగులమార్పు

మదరాసు, జూలై 24:—

విజయనగరం కలెక్టరు ఆర్. సి. పోలీ గారు, ఆగస్టు 1 వ తేదీనుండి 2 నెలలు సెలవుపెట్టబడిరి. వీరిస్థానే భా. సా. ఇన్స్పెక్టరుగారు నియమింపబడిరి.

అఖిలభారత నిరసనసభ

మదరాసులోని వివిధ కార్మికసంఘములు కమ్యూనిస్టుపార్టీ, విద్యార్థులసంఘాలు కలసి ఈమధ్యనున్న 26 వ తేదీ (రేపు) సాయంకాలం 5 గం. రాయపేట కాంగ్రెసు మైదానంలో అఖిలభారత నిరసనసభ యొకటి జరుపబడును. ఇరవల విడుదలయిన కామ్రేడులు మోహన కుమారమంగలం, పి. రామచంద్రయ్య మున్నగువారు రుపన్యసింతురు.

కృష్ణా, దక్షిణ ఆర్కాటు జిల్లాలలో వరిపంట

వృద్ధిచేయుటకు ప్రభుత్వగ్రాంటు

మదరాసు, జూలై 23:—

కృష్ణాజిల్లాలో మాగాణులకు ఎకరముల భూములలో వరిపంట అధికమగుటకు చేయుటకు వ్యవసాయశాఖ డైరెక్టరు సిద్ధపడినదిన స్కీములో కోరబడిన 48 వేల రూపాయలను మదరాసు గవర్నమెంటువారు రిప్పుచు శాంక్షను చేశారు.

ఈ స్కీము ప్రకారమే దక్షిణఆర్కాటు జిల్లాలో 150 వేల యకరముల భూముల అభివృద్ధినిమిత్తము దొరతనమువారు 30 వేల రూపాయలను శాంక్షను చేశారు. ఈ ధనముతో రైతులకు మంచిరకం విత్తనములను ఎరువులను సప్లయిచేస్తారు.

2000లోపురాబడిపన్ను

సేవింగ్సుబ్యాంకులో డిపాజిటుచేయుటకు వ్యవధి పెంచుట

ఇండియా ప్రభుత్వమువారు యిట్లు ప్రకటించిరి:—

ఇండియను ఫైనాన్సు రాబడిపన్ను నియమ 3 ప్రకారం, సాలీనా యా 2000 లకు లోబడిన రాబడిగలవారు రాబడిపన్ను చెల్లించుటకు బదులు ముందుగ ఇండియను పోస్టాఫీసు డిఫెన్సు సేవింగ్సు బ్యాంకులో డిపాజిటుచేసికొని, అట్లుచేసినట్లు సర్టిఫికేటుతోకూడ ఒక ఫారం వ్రాసి ఇంకటాక్సు ఆఫీసరుకి దాఖలుచేస్తే చాలును అట్లా డిపాజిటుచేయుటకు కాలవ్యవధినోటీసు ప్రకటించినదిమొదలు 60 దినములలోపల చెల్లించబడెను. ఆ వ్యవధి చాలదు. యింకా అధికం చేసినగాని ఆ సదుపాయమును ప్రజలు ఉపయోగించుకోలేరని వాణిజ్య సంఘములవారు సూచించిరి. ఈ స్కీము క్రొత్తదగుటచేత, 1942-43 అసెసుమెంటుకు సంబంధించిన డిపాజిటు చెల్లించు కాలవ్యవధి 1942 ఆగస్టు 31 తేదీవరకు పెంచుటకు ఇండియాప్రభుత్వంవారు నిశ్చయించిరి.

దేవదూత విద్యార్థిగారి ఆంధ్రసంచారం

పండిత దేవదూత విద్యార్థిగారు, వి॥ భా॥ హిందీ ప్రచారసభ కార్యదర్శి జులయి 25 నుండి ఆగస్టు 5 వ తేదీవరకు ఆంధ్రదేశంలో గుంటూరు కృష్ణాజిల్లాలందు సంచారం చేయుదురు.

1/4 వంతు చక్కెరే వాడాలి

మద్రాసు జూలై 24:—

మదరాసులో చక్కెరవిక్రేతలకు ట్రోకులై సెన్సు లిచ్చు యే కార్డులు మరూర్చి చెప్పుటకు మొన్న కలెక్టరు మారిసుగారు ఒక సభ జరిపిరి. ప్యారీకంపెనీ ప్రతినిధి, యితర సర్తకులును వచ్చియుండిరి.

మామూలుకన్న చక్కెరపన్నెట్టి నూటికి 25 మాత్రమే లభించుచున్నందున, ప్రజలు ఆ లెక్కను వాడుక తగ్గించుకోవాలని అధికారులు తెలుపుచున్నారు.

బెజవాడ రాడికల్ డెమొక్రాటిక్ పార్టీ సభ

బెజవాడ, జూలై 23:—

నిన్న సాయంకాలం ఆన్నారిపార్కులో, పట్టణ రాడికల్ డెమొక్రాటిక్ పార్టీ ఆంధ్రవ్యాప్త అబ్బూరి రామకృష్ణారావుగారి అధ్యక్షతను సభ జరిగినది.

అధ్యక్షులు శ్రీ వి. బి. కార్నిల్‌గారిని పరిచయపరచిరి.

తరువాత శ్రీ కార్నిల్‌గారు ప్రస్తుత పరిస్థితులనుగురించి గంభీరోపన్యాసం చేశారు. ప్రపంచ నాగరికత, పురోభివృద్ధి, ఫాసిస్టు వినాశనంమీద ఆధారపడివున్నదనీ, ఫాసిస్టు వ్యతిరేకులు యీనాటి స్వాతంత్ర్యత యోగ్యులనీ అన్నారు. ఏ ప్రజాశక్తి అయితే యీ యుద్ధంలో ఫాసిస్టులను ఓడించగలిగిందో, దానిని యీప్రపంచంలో యే మహత్తరశక్తి కూడా అణగద్రొక్కలేదు. కాబట్టి ప్రజాశక్తిని మనం వృద్ధిపరచాలి, అని అన్నారు. రక్షణసంస్థలు ప్రతిగ్రామంలో, పట్టణంలో స్థాపించ మని హెచ్చరించారు.

అధ్యక్షులు, తమపార్టీ ఒక్కటే దేశానికి పరిష్కారమైన పంథా చూపించిందనీ, తాము ప్రచారంచేసే విధానం ఒక్కటే మనదేశ స్వాతంత్ర్యానికి నిజంగా దారితీయగలదని చెప్పారు.

పట్టణ పార్టీ కార్యకర్తలు ఎ. వి. మోహన్‌గారు, ప్రజలందరూ యీప్రజాయుద్ధంలో పాల్గొనమని కోరుతూ తుదివందనం చేశారు. (ఆ. వి.)

మదరాసు హిందువులు పాకిస్థానుకు ప్రతికూలురు

డా॥ మూంజీగారి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 24:—

డా॥ బి. యస్. మూంజీగారు తాను శ్రీ వి. జి. దేశపాండేగారితో కలిసి చెన్నపట్టణానిలో పాకిస్థాన్ ఉద్యమానికి ప్రతికూలంగా ప్రచారం చేయు పర్యటనం చేసినట్లును తమకు ప్రతిచోటా మనస్ఫూర్తగమైన స్వాగతములు యివ్వబడెననియు, అక్కడ పాకిస్థాన్ స్కీము నిరసించుటకు గొప్ప బహిరంగసభలు జరిగిన వనియు నొక ప్రకటనలో తెలుపుచున్నారు. మదరాసు రాజధాని హిందువులు పాకిస్థానుకు అనుకూలురు కారనియు అఖండ హిందూస్థాన్ సిద్ధాంతమునే బలపరచేవారై యున్నారనియు డా॥ మూంజీగారు తెలిపిరి.

బారువాపేట జమీందారు

శ్రీ జగన్నాథ పాణిఖండంగాగారు దివంగతులగుట

బారువా, జూలై 23:—

వెనుకటి గంజాంజిల్లాలో చేరిన బారువాలో స్వగృహములో నిన్న మధ్యాహ్నము బారువాపేట జమీందారు శ్రీ జగన్నాథ పాణిఖండంగాగారు దివంగతులైనారు. వీరికి ఇద్దరు కుమారులున్నూ యిద్దరు కుమార్తెలున్నూ వున్నారు. వీరు పరోపకారనిరతులు. మదరాసు కలకత్తా నగరములలో జరిగిన భారతజాతీయ కాంగ్రెసు మహాసభలకు వీరు ప్రతినిధిగా యెన్నుకోబడి ఆసభలకు వెళ్లారు గంజాంజిల్లాబోర్డులో ఆరేళ్లున్ను బరంపురం తాలూకాబోర్డులో మూడేళ్లున్నూ గంజాం భూస్వాములసంఘంలో పదేళ్లున్నూ వీరు సభ్యులుగావున్నారు. బారువ పంచాయతీ సంఘమునకు 9 యేళ్ళపాటు అధ్యక్షుడుగా వున్నారు. (స్వ. వి.)

ఆంధ్ర విశ్వవిద్యాలయం

గుంటూరు నందుంచ వ్యయత్నించెదను

అభినందనసభలో శ్రీ జాలయ్యగారి ప్రకటన

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూలై 22:—

శ్రీ రావుబహద్దరు తెల్లాకులజాలయ్య శ్రేష్ఠిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయపు సెనేటు సభ్యుడుగా ఎన్నుకోబడిన సందర్భములో నిన్న సాయంత్రము అగ్రహారం మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయవర్గమువారు తేనీటి విందు నేర్పాటు చేసిరి.

శ్రీ దిడుగు వెంకటనరసింహారావు (ప్రధానోపాధ్యాయుడు) శ్రీ రా॥ బి॥ తెల్లాకులజాలయ్యగారికి, కమినవరుగారికి (కా॥ రామకృష్ణయ్య చౌదరి) స్వాగత మిచ్చిరి.

తరువాత సన్మానసభకు శ్రీయుత చావలి సూర్యనారాయణగారు అధ్యక్షతవహించిరి.

శ్రీయుత తెల్లాకులజాలయ్యగారు తమకు ఈసన్మానమిచ్చినందుకు కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచు తాము ఆంధ్ర విశ్వవిద్యాలయము గుంటూరులో స్థిరముగా నిల్పవలెనని, మద్రాసు విశ్వవిద్యాలయములో వలె ఆంధ్ర విశ్వవిద్యాలయములో మహాప్రాధ్యాపకులచే ఉపన్యాసము లేర్పాటుచేయు పరిస్థితులు కల్పించెదమనియు వ్యాపార సంబంధపు పరీక్షలలో ప్రధానతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్వవిధముల సహాయం చేసెద మని నుడివిరి. (స్వ. వి.)

1917 లో ఆంధ్రగ్రంథాలయ సభ సన్మాన సంఘమునకు అధ్యక్షుడుగా వున్నారు. 1918 లో గంజాంజిల్లా జాతీయసభకున్నూ 1926 లో ఆంధ్రదేశ పంచాయతీ బోర్డుల సంఘమునకున్నూ వీరధ్యక్షులుగా నుండిరి. బారువలోని దేవాలయములకు వీరు ట్రస్టీ వుండిరి. (స్వ. వి.)

గడియారము ముందువైపున "ఫేవర్ లూబా" అను పేరే మీకు గ్యారంటీ. గడియారముల విషయమై గడియారం చేయువానికి తెలిసినంత మీకు తెలిసినచో యీ ప్రఖ్యాతమైన పేరు గల్గియున్నదానినే మీరు కొందురు. ఫేవర్ లూబా గత నూరుసంవత్సరములకుపైగా ప్రశస్తమైన స్విస్ గడియారములు తప్ప వేరు విక్రయింప లేదు.

1093	ఇనప్ డ్రైవింగ్ క్లీల్	—	—	రూ. 98
1095	,, 9 క్యా॥ గోల్డు	—	—	,, 176
1096	,, డ్రైవింగ్ 9 క్యా॥ ఐంగరు జెల్	—	—	,, 124
1097	,, 18 క్యా॥ ఐంగరం	—	—	,, 238

Favre-Leuba AND COMPANY LIMITED
BOMBAY CALCUTTA



Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.